File Copy
Of Information and Public Relations, H. Batch 1926

Regd No. B 92

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి-	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడిగాపి	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 17 సంచిక 343 • హైదరాబాదు 28-12-1964 సోమవారం • 4 పేజీలు 7 పైసలు

(0411)

అవినీతి విమర్శలు కూడా 'అతి'కారాదు: శ్రీ శాస్త్రి

వారణాసి, డిసెం 27: అవినీతి గురించి, ప్రభుత్వంపై విమర్శనుగురించి పదేపదే ప్రస్తావించడంవల్ల కూడా జాతి నిస్తేజమౌతుందనీ అవినీతిని పూర్తిగా నిర్మూలించడం అసాధ్యమే అయినా సాధ్యమైనంతగా తొలగించవలసిందేనని తాను చూసిన విదేశాల్లో కూడా అవినీతి లేకపోలేదని వారణాసిజిల్లాపరిషత్తు సన్మాన సభలో నేడు ప్రధాని (శ్రీ శాస్త్రి) అభిప్రాయం వెల్లడించారు. 10 లక్షలు నిలువచేసే 12 ఏండ్ల రక్షణ పథకాలను ఈ సభలో ప్రధానికి బహూకరించారు.

రామగుండంనుండి దండకారణ్యానికి రైలుమైనుపథకం

ఐక్యరాజ్యసమితికి విషమ పరిస్థితి

అస్వస్థతతో ఉన్నప్పటికీ, ఆర్థిక క్లిష్టతను పరిష్కరించడానికి ఉథాంట్ పూనిక

ఐక్యరాజ్య సమితి డిసెం 27

ఐక్యరాజ్య సమితికి బకాయలు చెల్లించవలసిన కొన్ని దేశాలకు సంబంధించి తలెత్తుతున్న వివాదాలను పరిష్కరించేందుకుగాను, ఇటీవల అనారోగ్యుడైన చికిత్సపొందుతున్న సమితి ప్రధాన కార్యదర్శి స్వయంగా సోమరామవాడు ప్రయత్నం కొనసాగించనున్నట్టు అధికార వర్గాలు తెలియజేశాయి

సమితి ప్రణాళికానుసారం, బకాయలు చెల్లించవలసిన, సోవియట్ యూనియన్ తన వోటింగ్ హక్కులను కోల్పోవలసివుంటుంది. గతవారము అస్వస్థతనుండి యుథాంట్ విడుదల అయ్యారు. సోమవారంనాడు తన కార్యాలయానికి ఉథాంట్ వస్తారు.

అస్వస్థతో ఉన్నప్పటికీ ఉథాంట్ స్వయంగా ప్రయత్నించడానికిపూనుకోకుండా ఉండలేకపోతే, ఐక్యరాజ్యసమితి అత్యంత తీవ్రమైనపరిస్థితిని ఎదుర్కొంటున్నదని చెప్పవచ్చని పరిశీలకు అభిప్రాయపడుతున్నారు. సమితి ఆర్థిక క్లిష్టస్థితిని పరిష్కరించేందుకుగాను సర్వసభ్య మండలి గురువారంనాడు మళ్ళీ సమావేశం కావలసివున్నది. రష్యన్ వోటింగు హక్కులను తొలగించడానికిగాను ఆర్టికల్ 19ను వర్తింపజేయడానికిగాను అసెంబ్లీలో అమెరికాకు అంతగా బలంలేదనీ సోవియటు యూనియన్ భావిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయనీ కొందరు దౌత్య ప్రతినిధులు పేర్కొన్నారు

అణుశక్తి హామీని ఎన్నడూ కోరలేదు: ప్రధాని శ్రీశాస్త్రివెల్లడి

వారణాసి, డిసెం 27

ఇండియాకోసం ఎలాంటి అణుశక్తి సంబంధమైన హామీని అమెరికా లేదా రష్యానుండి కానెన్నడూ కోరలేదని ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి నిన్న ఇక్కడ చెప్పారు.

అణుబాంబు ఉపయోగించబడదన్న హామీ అణుసంపదలేనట్టి రాజ్యాలు కలిగివుండ లనే తాను చెప్పానని శ్రీ శాస్త్రి ఇక్కడొక బహిరంగసభలో పేర్కొన్నారు. "అణుబాంబు వాడకాన్ని నిరోధించాలని మేముకోరుకున్నాము. ఈ సమస్యను అమెరికా, రష్యాలు పరిశీలిస్తాయని నేను ఆశిస్తాను" అన్నారాయన.

పాంబన్ రైలువంతెన పునర్నిర్మాణానికి రు. 40 లక్షలు

మధురై, డిసెం 27

పాంబన్ రైల్వేవంతెనపునర్నిర్మాణానికి దాదాపు పదిలక్షల రూపాయలు వ్యయమవుతాయని రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ డి. సి. కేశవాల్ పి-టి-ఐ విలేఖరికి చెప్పారు- గిర్డర్లు లభ్యం కావడంపైనవే ఈ పునర్నిర్మాణం ఆధారపడి ఉందనీ, ఈ పని పూర్తిచేయడానికి కనీసం ఒక సంవత్సరమైనా పట్టుతుందని ఆయన అన్నారు. నిర్మాణపు పనిసాగేందుకుగాను రైల్వేకు చెందిన ఇతర మండలాలనుండి కావలసిన సైజులో గిర్డర్లు పొందడానికి తాము ప్రయత్నిస్తామని శ్రీ కేశవాల్ చెప్పారు.

కేళవస్మారక పాఠశాల వ్యవహారాలు

ఆరోపణలపై విచారణకు తాముసిద్ధమేనని పాలకవర్గం వివరణ

హైదరాబాద్, డిసెం 27

ప్రియువేటు ఎయిడెడ్ పాఠశాలల మేనేజిమెంట్లపై అబద్ధపు ఆరోపణలు చేసేవారిపట్ల తగు చర్యలు తీసుకొనే అవకాశాలు చట్టరీత్యా ఉన్నాయని రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ రామదేవాయకు అభిప్రాయం వెల్లడించారు. ఈవిషయం ఆలోచించి ప్రభుత్వం వద్దకు రాయబారం పెట్టడానికై కర్నూలులో ఎయిడెడ్‌విద్యా సంస్థల ప్రతినిధుల సమావేశం ఒకటి జరుగుతుందనికూడా ఆయనఅన్నారు.

శ్రీ రామదేవాయకు నారాయణగూడాలోని కేశవ మెమోరియల్ మల్టిపర్పస్ హైస్కూల్ పాలకవర్గ సభ్యులు నేడు నేడు విలేఖరులతో గోష్ఠిలోపల ఈ హైస్కూలు, దీని అనుబంధంగా ఉన్న బాలికల హైస్కూలు పాటించిన ప్రగతిని వివరించారు.

మేనేజిమెంటుపై తేలిన ఆరోపణలు ఇదివరకు రెండుసార్లుఅసత్యాలుగా తేలాయ్ అని శ్రీ రామదేవాయకు ఏదయినా విచారణ చేయిస్తే తాము సిద్ధమేనన్నారు.

ఈ ఆరోపణలకు కేవలం ఇరువురు టీచర్లు మాత్రమే కారకులనీ వారిని ఉద్యోగాలనుండి తొలగించారనీ తెలుస్తున్నది.

2 నెలల్లో అమెరికానుండి సమృద్ధిగా గోధుమరాక

-ప్రధాని శాస్త్రి వెల్లడి

వారణాసి, డిసెం 27

రెక్కకు రానట్టి ద్రవ్యాన్ని తెలిపేయడానికి గాను చర్యలు గయికొనేందుకు ప్రభుత్వం సంకల్పిస్తున్నదని ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్నయిక్కడ చెప్పారు. ఈ విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని చెప్పారు.

రెక్కకురానట్టి ద్రవ్యం కోట్లాది రూపాయలలో ఉండడం మూలాన, ధరల పెరుగుదలకు కారణ భూతమైనదని ఆయన యిక్కడొక బహిరంగ సభలో చెప్పారు.

రెక్కకు రానట్టి ద్రవ్యం గలిగిన ప్రజలు పెద్ద మొత్తములో ఆహార ధాన్యాలు కొనుగోలు చేశారనీ, ఇది కూడామార్కెటులో ఆహార ధాన్యాల కొరత కారణమని శ్రీ శాస్త్రి చెప్పారు.

కానున్న రెండు నెలలలో అమెరికా నుండి ఇండియాకు పెద్ద మొత్తములో గోధుమలు రాగలవనీ, ఆస్ట్రేలియా నుండి గోధుమ కొనుగోలు కూడా సంప్రదింపులు జరుగుతున్నాయనీ శ్రీ శాస్త్రి తెలియజేశారు.

ఈ సంవత్సరం ఆస్ట్రేలియాలో గోధుమ సమృద్ధిగా ఉత్పత్తి అవుతున్నది- తన మిగులు ధాన్యాన్ని ఇండియాకు యివ్వడానికి ఆస్ట్రేలియా సంసిద్ధతను తెలియజేసినదని ఆయన అన్నారు.

శాస్త్రీయ రంగంలో భారత-రష్యా మధ్య సహకారం

విస్తృతావకాశం ఉందని ప్రొఫెసరు మహాలనొబిస్

మాస్కో, డిసెం 27

శాస్త్రీయ రంగంలో ఇండియా-సోవియట్ యూనియన్ మధ్య సహకారానికి విస్తృతావకాశముందని ప్రొఫెసరు మహాలనొబిస్ నిన్న ఇక్కడ చెప్పారు.

అమెరికా నుండి స్వల్పకాల పర్యటనపై ఇక్కడికి వచ్చిన ప్రొఫెసరు మహాలనొబిస్ ఇలాఅన్నారు: "కొంతమంది అగ్రశాస్త్రజ్ఞులు, శాస్త్రవేత్తలతో నేను సంభాషణలు జరిపిన సందర్భంలో, ఈ ఉభయదేశాలమధ్య శాస్త్ర రంగంలో ఎక్కువ సహకారాన్ని పెంపొందించే విషయంపట్ల ఆసక్తి కనబర్చారు. ఆ శాస్త్రజ్ఞులలో ఎక్కువమంది ఇండియాకు వచ్చారు. కొందరు భారత ప్రజల శాస్త్రీయ, ఆర్థిక ప్రగతిని చూడాలని అభిలషిస్తున్నారు."

రాజకీయాల్లోపాల్గొనప్పటికీ, సోవియట్ సమాజంలో ప్రధాన స్థానాన్ని వహించిన సోవియటు శాస్త్రజ్ఞులు ప్రాక్పశ్చిమ దేశాలమధ్య ఉద్రిక్తతలు సడలించడానికి, శాంతిని పరిపోషించడానికి సుముఖంగా ఉన్నారని ప్రొఫెసరు మహాలనొబిస్ చెప్పారు.

సోవియటు అకాడమీ ఆఫ్ సైన్సులో "విదేశీ సభ్యుడైన" ప్రొఫెసరు మహాలనొబిస్, అకాడమీ అధ్యక్షుడు కెల్డిష్, ఇతర శాస్త్రజ్ఞులను కలుసుకున్నారు. ఇండియాలో శాస్త్రీయ ప్రగతిపై ప్రసంగాలు చేయడానికి ఆయన అమెరికా వెళ్ళారు.

మాధాపురంలో రెండు వర్గాల మధ్య కొట్లాటలో ఒకని మృతి

-గోలకొండ పత్రిక విలేఖరి-

భువనగిరి, డిసెం 27

భువనగిరి తాలూకాలోని మాధాపురం గ్రామంలో ఈనెల 21వ తేదీన రెండు వర్గాల మధ్య జరిగినసంఘర్షణలో సి. సర్వయ్య పద్మశాలి అను అతనిని కొందరు కలిసి దెబ్బలు కొట్టినారు. దెబ్బలు తగిలిన వ్యక్తి మరణించినట్లు తుర్కపల్లి పోలీసు వారకు తెలియగానే, గ్రామ ముసకు వెళ్ళి శవ పంచనామా జరిపి భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రి శవపరీక్ష నిమిత్తం చేర్చారు.

సంఘర్షణలో పాల్గొన్నవారలను పోలీసు అరెస్టుచేసుకొని కేసు విచారణ జరుపుచున్నట్లు అధికార వార్తల్లో తెలుస్తున్నది.

రైలు క్రిందపడి గ్యాంగుకూలి మృతి

రాయిగిరి రైలువేయి గ్యాంగులో కూలిగా పనిచేయుచున్న కూలి బాబు, శనివారం రోజున ఉదయము ఎక్స్‌ప్రెస్ రైలునుండి దుమికి, మరణించినాడు,

మరోయువకుని మృతి

భువనగిరి సమీపమునవున్న పెద్దకాలిలో మోటలొక్కెనను వెలువలికి తీయ ప్రయత్నించగా విషమై తిమ్మపురం గ్రామయువకుడు పాణం పోగొట్టుకున్నాడు.

విద్యుచ్ఛక్తి సౌకర్యం

హైదరాబాద్, డిసెం 27

కరీంనగర్ జిల్లా సుల్తానాబాదు తాలూకా రత్నాపూర్ గ్రామంలో వ్యవసాయ పారిశ్రామిక గృహోపకరణ నిమిత్తమున్నూ, వికిదిపాలనిమిత్తమున్నూ రూ 79,950 లభ్యతతో విద్యుచ్ఛక్తి సౌకర్యం కలిగించే ప్రతిపాదనకు విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీరు అంగీకరించారు.

ప్రభుత్వ తలంపును గురించి ముఖ్యమంత్రి ప్రస్తావన

కరీంనగర్ జిల్లా పర్యటనలో అపూర్వస్వాగతం

(గోలకొండ పత్రిక విలేఖరి)

కరీంనగర్, డిసెంబరు 27

డా. ధర్మతేజ బ్రహ్మాండమయిన ధర్మల్ విద్యుత్కేంద్రం నిర్మించడానికి ముందు జరుపుతున్న రామగుండం ప్రదేశాన్ని దండకారణ్య ప్రాంతాన్ని రైల్వేలైను ద్వారా కలిపి వేగంగా బొగ్గుర వాణాకు పారిశ్రామిక కేంద్రముగా రామగుండం అభివృద్ధికి బాటలువేయాలని రాష్ట్రప్రభుత్వానికి తలంపు ఉన్నట్లు యిక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. నాల్గో ప్రణాళికలో పోచంపాడు ప్రాజెక్టుపని పూర్తి కాగలదని కూడా ఆయన ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 23, 24 తేదీలలో రెండు దినాలు కరీంనగరు జిల్లాపర్యటన సందర్భంగా యిక్కడికి వచ్చారు- ఆయనగూడూరు గ్రామములో మంచినీటి సప్లయి పథకానికి ప్రారంభోత్సవము చేస్తూ 1968 నాటికి రాష్ట్రములో అన్ని గ్రామాలకు మంచినీటి సప్లయి పథకాలు అమలు జరుగుతాయని హామీ యిచ్చారు.

న్యాయశాఖామంత్రి శ్రీ వి. నరసింహారావు, జిల్లా కలెక్టరు శ్రీ అరోరా, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ చొక్కారావు ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంటవున్నారు. ముఖ్యమంత్రి యిక్కడినుండే నిజామాబాద్ వెళ్ళారు.

(కరీంనగరు గంజ్‌లో జరిగిన బహిరంగ సభవార్త అందినంత మేరకు నిన్ననే కొంత ప్రచురించాం-సం:)

ముఖ్యమంత్రి ఈ పర్యటన సందర్భముగా వీణవంక గ్రామంలో కుటుంబ నియంత్రణ కేంద్రానికి ప్రారంభోత్సవము జరిపారు. కరీంనగరులో కుటుంబ నియంత్రణ కేంద్రానికి ప్రారంభోత్సవము జరిపారు. కరీంనగరులో 10-12 వేల మంది ప్రజలు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ఇక్కడ ఇంత పెద్ద స్వాగతోత్సవాన్ని స్థానికప్రజలెన్నడూ చూసి వుండలేదు. కాంగ్రెసు అధ్యక్షుని హోదాలో శ్రీ సంజీవయ్య వచ్చినప్పుడిట్లే స్వాగతోత్సవము జరుపబడింది. బహిరంగ సభలో అనేక సంస్థలు స్వాగత పత్రాలు సమర్పించాయి. స్థానిక దేవి పరిశ్రమలయిన వెడి నగదీ పరిశ్రమకు చెందిన సామగ్రి ముఖ్యమంత్రికి బహూకరించబడింది.

జిలా అవసరాలు

మానేరు ప్రాజెక్టువల్ల నిర్వాసితులయ్యే 7 గ్రామాల ప్రజలకు పునరావాస సౌకర్యాలు, జిల్లాలో వైద్య కళాశాల 12 58 శాతమే అతరాస్యులుగా ఉన్న ఈ జిల్లా ప్రజల అభివృద్ధి నిమిత్తము కాలూ కొక కళాశాల మంజూరీలను స్వాగతపత్రాల ద్వారా ప్రజలు ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు. ఈ జిల్లా జనాభా 17లక్షలు. పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్లలలో కాలేజీలకయి సాగుతున్నప్రయత్నాలని గురించి పరిషదధ్యక్షులు శ్రీ చొక్కారావు బహిరంగసభలో వెల్లడించారు. జిల్లాకు ఒక సాంకేతిక కళాశాల మంజూరు చేస్తే దానికయి కక్షపడి 10లక్షలయినా పోగుచేస్తామని శ్రీ చొక్కారావు ముఖ్యమంత్రికి తెలిపారు

కరీంనగర్ ట్రావెల్సు బంగ్లాలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో కూడా ప్రసంగిస్తూ అధికార అనధికారుల మధ్య పెంపొందవలసిన సంబంధాలను గురించి ఉద్బోధించారు.

శిరిసిల్లలో

ఈ పర్యటనలో ముఖ్యమంత్రి శిరిసిల్లలో గ్రంథాలయ భవనానికి శంకుస్థాపనోత్సవం కావిస్తూ దేశస్వాతంత్ర్య సాధనకు గ్రంథాలయోద్యమపు పాత్రను వివరించారు. ఆంధ్ర ప్రజలకాకీయ రైతన్యానికి ఈ ఉద్యమమే పునాది అన్నారు. జిల్లా యువజన కాంగ్రెసు ముఖ్యులు శ్రీ కె. నరసింగరావు -యం. యల్. ఎ.-ముఖ్యమంత్రికి స్వాగత పత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ప్రజలు నాలుగు యిదు లక్షలు వసూలు చేస్తే శిరిసిల్లలో కాలేజీ యేర్పాటుకు అవకాశం ఉంటుందని ఆశాభావం వెల్లడించారు. ముఖ్యమంత్రి వేములవాడ క్షేత్రం దర్శించుకొని అక్కడినుండి 24నఉదయం శిరిసిల్ల చేరారు.

పరిపాలన కట్టుదిట్టాల కోసం మరో యత్నం

ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నిబంధనావళికి కొన్ని కూర్పులు, చేర్పులు

న్యూఢిల్లీ, డిసెం 27

కొత్తగా మార్పులు కూర్పులతో నేడెక్కడ విడుదల చేయబడిన ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నిబంధనావళిలో పరిపాలనాయంత్రాంగమందు నిజాయితీని సామర్థ్యాన్ని పెంపొందించే దృష్టితో అనేకాంశాలు చేర్పబడ్డాయి.

తన కింది ఉద్యోగులు నిజాయితీతో పనిచేస్తూ కర్తవ్యాన్నుసరించి మెలగడానికి తగు కట్టుదిట్టముగావుండేటట్లు ఉద్యోగులు పొరబాట్లకు కూడా పై అధికారులు బాధ్యతగా నిర్ధారించబడింది. ప్రభుత్వంతో సంబంధం ఉన్న ప్రయివేటు వ్యవస్థల్లో తమ పరపతిని ఉపయోగించి తమ వారికి ఉద్యోగాలిప్పించడము నిషేధించబడింది. ప్రభుత్వోద్యోగులతో ఎట్టి లాభాదేవీలు లేని అతి సన్నిహిత బంధువులు, దగ్గరి స్నేహితులు అయితేతప్ప పై ప్రభుత్వాధికారి ఉచితంగా యెవరి నుండి రవాణా సౌకర్యాలు, భోజన నివాస సౌకర్యాలుమున్నగువని పొందరాదు. పారిశ్రామిక వాణిజ్య సంస్థలకు చెందినవారి నుండి బ్రహ్మాండ మయిన స్వాగతాదరణలు పొందరాదు. స్థిర చరాస్తులు, ఆస్తులు అప్పులు పూర్తిగా వెల్లడిస్తూ కక్షిత శాలానికి ప్రభుత్వాధికారులు తమరిటర్నులు పంపాలి.

అమెరికాలో వరదలవల్ల 14 వేల మందికి నిరాశ్రయం

పోర్టుల్యాండ్, డిసెం 27

ఒరిగాన్, కాలిఫోర్నియాల్లో ఉద్ధృతరూపంలో వరదలు సంభవించగా అమెరికాలో 14 వేల ప్రజలకు పైగా నిరాశ్రయులైనారు క్రిస్మస్‌పండుగనుండి దాదాపు 40 మంది మరణించారు. విలియమిట్టీ, కొలంబియా నదులు ప్రవాహాన్ని పోర్టుల్యాండ్, ఒరిగాన్‌లో ప్రత్యేకంగా నిర్మించబడినకట్టలు నీటిని నిరోధించాయి. అయితే తీవ్రవరదలు సంభవించేటట్లుగా ప్రచండమైన గాలి వీచివది. అమెరికాలో సంభవించిన ఈ వరదవల్ల లక్షలాది డాలర్లఆస్తినష్టమైనట్టుంది. మరికొని కూడా వరదలు సంభవించడములో ఆస్తికి నష్టమే కాకుండా, ఇద్దరు చనిపోయారు. అరుగురికి గాయాలుతగిలినవి.

కార్పొరేషనుతో భీమా సిబ్బంది ఒప్పందం

వైద్య సహాయం, కరువుభృతి హెచ్చింపు మున్నగు అంశాలపై ఆమోదం

బొంబాయి, డిసెం 27

ఆలిండియా జీవిత భీమా సిబ్బంది యూనియన్‌కు కార్పొరేషనుకు మధ్య నేడు కుదిరిన ఒప్పందము ప్రకారం ఏడాదికి రు- 50 చొప్పున మూడేళ్ళు కలిపి ఒక్కసారి బాడుగలేని అవకాశముతో సిబ్బందికి సిబ్బంది కుటుంబాలకు వైద్య సహాయ పథకం అమోదింపబడింది.

క్లరికల్, సూపర్వయిజరీ సిబ్బందికి బేసిక్ వేతనములో 6 శాతం, సబార్డినేటు సిబ్బందికి 8 శాతము కరవు భృతిలో కాలాన్కాలిక హెచ్చింపు కూడా ఒప్పందము ద్వారా ఆమోదించబడింది. సర్వీసు మొత్తంమీద 16 నెలలకు మించకుండా పూర్తిచేయబడిన సర్వీసు సంవత్సరానికి 1 నెల చొప్పున అనారోగ్యపు సెలవు తీసుకోవచ్చునని పైన్షెంటు వయస్సు 60 అని కూడా నిర్ణయించుకోబడింది.

జడ్చర్ల సమితి బంజారాల సమావేశం

జడ్చర్ల, డిసెం 27

మంగళ్‌కుంట తాండాలో జడ్చర్ల పంచాయతీ సమితి బంజారాల సమావేశము సమితి అధ్యక్షులు శ్రీ టి. లక్ష్మీనరసింహారెడ్డి అధ్యక్షతలో జరిగినది. సమావేశమునకు సుమారు 800 బంజారాలు మరియు ఈ ప్రాంతపు తాండల నాయకులు తమ ఆర్థిక విషయములనుచర్చించి నిర్ణయించబడినవి- జిల్లా కలెక్టరు శ్రీ బి. ఎల్. ఓట్సు సమావేశమునకు విజారైవారు కలెక్టరును శ్రీ మేఘ్‌నాథ్ రావోస్, బ్రదినాయక్, అంధ్యనాయక్, తాండాల నాయకులు పుష్పమాలలతో సన్మానించారు.

మేఘ్‌నాథ్ మంగళ్‌కుంట తాండాల ఆర్థిక, సమాజిక విషయముల నివేదికను సమర్పించారు. డా: పద్మశివరావు, ఆలూరు వెంకటరావు, యోగానంద్ కేశవులు వీరి ఆర్థికాభివృద్ధికి చేయుచున్న ప్రయత్నముల తెలియజేశారు. బంజారాల వృత్యపరిదర్శనము అల్పాహారందు జరిగినది. కలెక్టరు, సమితి అధ్యక్షులవారు మూడు తాండాలను ప్రత్యక్షముగా చూశారు. బంజారాలకు తగుపోత్సాహం ఇవ్వగలమని బాగ్దాదు కేశాలు

నగరవనంలో ఐ.ఎన్.టి.యు.సి. 79వ మహాసభల కోలాహలం

30న శ్రీ గుల్జారీలాల్ నందా ప్రారంభోత్సవం: శ్రీ పాండే అధ్యక్షతన కార్యవర్గ పరిశీలన ప్రారంభం

హైదరాబాద్, డిసెం 27

నిజాంకళాశాలా మైదానంలో ప్రత్యేకంగా ఏర్పాటయిన అంబేద్కరునగరంలో భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 79 వ మహాసభలకు ప్రముఖుల ఆగమనం ప్రారంభమయింది. ఈ ఉదయం నగరానికివచ్చిన ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడు శ్రీ కాశీనాథ్ పాండే (ఎం.పి.) అధ్యక్షతన నేడు కార్యవర్గ సమావేశము మొదలయింది.

బుధవారం30వ తేదీనాడు ఐ.ఎన్.టి.యు.సి మహాసభలకు కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రారంభిస్తారు. గురువారంనాడు ప్రతినిధుల సమావేశం జరుగుతుంది. అదేసాయంత్రం జనరల్ కౌన్సిల్ సమావేశమై మూడవ కార్యకర్తల్ని ఎన్నుకుంటుంది. కొత్త కార్యవర్గం సమావేశములో ఐ.ఎన్.టి.యు.సి. సభలు ముగుస్తాయి.

నేడు ఎం.ఎల్.ఎ. క్వార్టర్సులో జరిగిన కార్యవర్గ సమావేశానికి 85 మంది సభ్యులలో 19 మంది, ప్రత్యేకాహూతులుగా కేంద్ర కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య, మహారాష్ట్ర న్యాయమంత్రి శ్రీ శాంతిలాల్ షాలు కూడ హాజరయినారు.

ఇటీవల బొంబాయిలో మరణించిన ఐ-ఎన్-టి-యు-సి- మాజీఅధ్యక్షుడు లహుభాలమజూరా కోశాధికారిగాఉన్న వ్యర్థీయఅంబేద్కరుకుకార్యవర్గం శ్రద్ధాంజలిసమర్పించి రెండునిమిషాలు మౌనం పాటించింది.

ఐ-ఎన్-టి-యు-సి- ప్రస్తుత సభ్యత్వము 1778744 (1912 యూనియన్‌లు). నేడు కార్యవర్గం 11660 సభ్యత్వంగల మరో 58 యూనియన్‌లను అనుబంధించుకుంటూ తీర్మానించినది.

శ్రీ ఖండూభాయి దేశాయి (ఎం పి) కార్మికోద్యమం అంటే పారిశ్రామిక కార్మికులే కాదనీ వ్యవసాయ కార్మికుల్ని గురించికూడా శ్రద్ధ వహించాలనీ సూచించారు. కార్యవర్గం రేపు పరిశీలించే తీర్మానాల్ని సరిజూసేందుకు ఒక ఉపసంఘం ఏర్పాటయింది. అదితరాత్రి సమావేశం జరిపింది. వాల్గో ప్రతిపాదికలో కార్మిక విధానాలకు గురించిన ముసాయిదా ఒకటి కార్యవర్గ సభ్యులకు అందజేశారు. రేపు అదిచర్చకు వస్తుంది. అస్తవ్యస్తంగా నిర్వహించబడే సంస్థల్ని దేశ ప్రయోజనం దృష్ట్యా మూతపడకుండా చేపట్టి ఒక కార్పొరేషన్ నిర్వహించేట్లుగా పరిశ్రమల చట్టాన్ని సవరించేవిషయం నేడు ఆలోచించబడింది. ఐ-ఎన్-టి-యు-సి-నియమావళి సవరణ వ్యవహారాలు రేపు తిరిగి చేపట్టబడుతాయి.

శ్రీ కాశీనాథ్ పాండే విలేఖరులతో మాట్లాడుతూ 10-15మంది విదేశీ ప్రతినిధులు ఈ మహాసభలకు రాగలరనీ అమెరికా, యుగోస్లావియా, బ్రిటన్, స్వీడన్, మలయాలనుండివస్తారని తాము ఆశిస్తున్నామనీ 2 వేల మంది ప్రతినిధులు దేశం నలుమూలల నుండి హాజరవుతారనీ తెలిపారు.

ధనుష్కోటి ఉప్పెనలో మృతులు 800

మద్రాసు, డిసెం 27

ధనుష్కోటి ఉప్పెన ప్రమాదంలో మృతులసంఖ్య కనీసం 800 ఉంటుందని ఐ-ఎన్-ఎస్- శారద నౌకలో ధనుష్కోటికి వెళ్ళివచ్చిన మద్రాసువాసన సభ్యుడు శ్రీ ఆర్.వి. స్వామినాథన్ మధురలో వెల్లడించారు. రామేశ్వరం ద్వీపంపై చిక్కుపడిన వారిని సురక్షిత ప్రాంతానికి చేర్చేందుకు శారద, నాగర్ నౌకలు శాక నేడు మరో నౌకను కూడా పంపించి అవసరాన్నిబట్టి కృషిచేస్తున్నారు.

నేటి రాత్రి వరకూ మద్రాసుకు అందిన వార్తలనుబట్టి ఇప్పటికి 520 మందిని 7 నౌకలలో ద్వీపంనుండి బయటికి తేగలిగినట్లు తెలుస్తున్నది. మరో 500మంది ఇంకా ద్వీపంమీదఉన్నారు. వారిని కూడా చేర్చడం రేపు పూర్తి కాగలదు ఆక్కడ చిక్కుకున్న 8 వేల మందిలో మిగిలినవారు ఎవరి తిప్పలు వారుపడి సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నట్లే తెలుస్తున్నది.

శ్రీ స్వామినాథన్ నిన, ధనుష్కోటినుండి మధురకు చేరారు తాను చెప్పిన లెక్కలో పాంబన్ వంతెనకొట్టుకు పోయిన ప్రమాదంలో చనిపోయిన రైలు ప్రయాణీకుల సంఖ్య కూడా ఇమిడి ఉందన్నారు. ఆ రైలులో ప్రయాణం చేస్తున్నవారు 800 మంది ఉండి ఉన్నట్లు ఆయనకు తెలియవచ్చింది

దట ఈయకరెంటమరో గానసభ్యుడు శ్రీ కె.టి. కేసలింగం కూడా ధనుష్కోటి వెళ్ళివచ్చారు

నేటి ఉదయం ఢిల్లీనుండి మద్రాసు చేరిన కేంద్రార్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి రేపు విమానంలో రామేశ్వరం, ధనుష్కోటి వెళ్ళి పరిశీలించారనున్నారు. కేంద్రం యేమాత్రం సహాయం చేయగలదో తేల్చేముందు తాను ప్రమాద తీవ్రతను పరిశీలించాలనీనీ సహాయం అందజేయడం కేంద్రబాధ్యతే కాక రాష్ట్ర బాధ్యత కూడాననీ శ్రీ టి.టి.కె అన్నారు

నాలుగు దినాలుగా సహాయకార్యములు ధనుష్కోటికద్ద సాగుతున్నాయి. రెండు డకోటావిమానాల్లో ఆహారపు పొట్లాలు, మరో రెండు హెలికాప్టర్‌లలో నీరు, మందులు సప్లయి చేయబడుతున్నాయి.

ఖాట్మాండు, డిసెం 27

భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగు ఆహ్వానంపై నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ కీర్తినిధి బిస్తా జనవరి 8వ వారం నుండి రెండు వారాల పాటు భారతదేశములో పర్యటిస్తారు. ఆయన భారత రిపబ్లికు దినోత్సవానికి ఢిల్లీలో వుంటారు దేశములో ప్రధాన ప్రభుత్వ పరిశ్రమలను యితర వ్యవస్థల్ని ఆయన తిలకిస్తారు.

రూర్కేలా సాంకేతికవిద్యాసంస్థలో ఏటా 500 మందికి శిక్షణ

రూర్కేలా ఉక్కు కర్మాగారంలో నిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి ఒక సాంకేతిక విద్యాసంస్థ 1959 మే నెలలో నెలకొల్పబడింది. ప్రారంభములో వందమందికి శిక్షణ ఇవ్వడానికి అవకాశం ఉండేది. అటువంటిదీవాడు ఈ సంస్థలో ఏటా 3480 మందికి శిక్షణ ఇవ్వడానికి వీలుకల్పించబడింది. ఇంజనీరింగ్ పట్టభద్రులకు లోహ రసాయన శాస్త్రంలోనూ, ఎలక్ట్రికల్ మెకానికల్ ఇంజనీరింగ్ శాస్త్ర రంగాలలోనూ శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. ప్రముఖ్యము గుర్తించిన విశ్వ విద్యాలయం నుంచి ఇంజనీరింగ్‌లో పట్టభద్రులయినవారిని రెండు సంవత్సరాల కోర్సులో చేర్చుకొంటున్నారు. వీరికి మొదటి ఆరు నెలలో యీ ఉక్కు కర్మాగారానికి చెందిన వివిధ విభాగాలలో ఉత్పత్తి నిర్వహణల్లో శిక్షణయిస్తారు. ఈ శిక్షణతో పాటు వారు పునశ్చరణ తరగతులకు హాజరవుతారు.

అటు తరువాత వివిధ విభాగాలలో వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. విజ్ఞానశాస్త్రంలో పట్టభద్రులయిన వారికి ఉక్కు స్థాయి నిర్వహణకు సంబంధించిన శిక్షణ. మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులయి వచ్చిన అభ్యర్థులకు అంకర్ పెత్తు స్థాయి నిర్వహణకు సంబంధించిన శిక్షణ ఇవ్వడము జరుగుతున్నది. వీటిని మూడేండ్ల వృత్తి పనివారి శిక్షణ కోర్సులలో కూడా చేర్చుకుంటారు. ఆరవ తరగతి వరకు మాత్రమే చదివిన అభ్యర్థులకు వేరుగా శిక్షణఇచ్చి కొంతవరకు నైపుణ్యంగల వృత్తిపనివారుగా నియమించడము జరుగుతున్నది.

ఇంతేకాక వివిధ ఇంజనీరింగువిద్యా సంస్థలనుంచి విశ్వవిద్యాలయాలనుంచి వచ్చే ఇంజినీరింగ్ విద్యార్థులకు నెలవులలో ఒకటినుంచి మూడు నెలలవరకు స్వల్పకాలిక శిక్షణ ఉచితముగా ఇవ్వడము జరుగుతున్నది.

ఈ సంస్థలో పట్టభద్రులయిన అభ్యర్థులకు రెండు సంవత్సరాల పాటు ఉమేజువారి శిక్షణ కూడా ఇవ్వడము జరుగుతున్నది. ఈ రెండేళ్ళలోనూ వారికి వారి వారి అధ్యయన శాఖలో ప్రత్యేక శిక్షణతో పాటు వివిధ పాంతేతరశాఖలలో సర్వసమగ్రమయిన శిక్షణ యిస్తారు.

శాఖలలో ఉన్నత విద్యార్హతలు సంపాదించి పరిపాలకవర్గంలో ఉన్నతోద్యోగాలలోఉన్న సిబ్బందికి శిక్షణఇచ్చే నిమిత్తం ఈ కోర్సు ఉద్దేశింపబడింది. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ సిఫారసు చేసి పంపిన ఇంజనీరింగు పట్టభద్రులకు కూడా ఇక్కడ ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు.

భారీ బాయిలర్ల తయారీ కర్మాగారం, భారీ ఇంజనీరింగు సామగ్రుల తయారీసంస్థ వంటి ఇతర సంస్థలనుంచి వచ్చే అభ్యర్థులకుకూడా మూడునుంచి తొమ్మిది నెలలపాటు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం కల్పించడం జరుగుతున్నది. శిక్షణకాలములో శిక్షణార్థులకు అభ్యర్థులకు అభ్యర్థుల విద్యార్హతలు వారు చదివే కోర్సులనుబట్టి నెలకు ఎక్కువలో ఎక్కువ రూ- 40 ల నుంచి తక్కువలో తక్కువ నెలకు రూ- 80ల వరకు ఉపకార వేతనము కూడా ఇస్తున్నారు.

ఈసంస్థలో వెల్డింగు, వడ్రంగి గ్రంకర్మగారం, యంత్రాల నిర్వహణవంటి వివిధ విషయాలలో శిక్షణ సౌకర్యాలు కల్పించారు. ఈసంస్థకు అనుబంధంగా నాలుగు ప్రయోగశాలలు నెలకొల్పబడినాయి. ఈసంస్థ తాలూకు వివిధ వర్కుషాపులలో అత్యంత అధునికమైన యంత్రాలను, పరికరాలనూ సమకూర్చడం జరిగింది. వివిధ యంత్ర భాగాలను, పరికరాలనూ కూర్చడంలో శిక్షణార్థులకు మంచి నైపుణ్యం వచ్చేలా చెయ్యడానికిగాను పరికరాల మన్నుత్తు వర్కుషాపు ఒకటి నెలకొల్పబడ్డది.

ఈసంస్థలో ఏటా సుమారు 5వందల మందికి శిక్షణ ఇవ్వడానికి తగిన సౌకర్యాలు కల్పించారు. ఇంతవరకు వందమంది పట్టభద్రులతో సహా మొత్తం 1808 మంది అభ్యర్థులకు ఈ సంస్థలో శిక్షణఇవ్వడం జరిగింది. 400కు పైగా ఇంజనీరింగ్ పట్టభద్రులకూ 21 మంది పట్టభద్రులయిన ఉమేజువారి అభ్యర్థులకు ఇక్కడ శిక్షణ యిచ్చారు.

పశ్చిమ జర్మనీ, అస్ట్రేలియా, స్విట్జర్లాండ్ నుంచి వచ్చిన అభ్యర్థులకూ, సాంకేతిక జ్ఞానానికూ ఈ సంస్థలో శిక్షణఇవ్వడం జరిగింది. ఇంతేకాక ఇంజనీరింగులో పట్టభద్రులకూ ఈ కర్మాగారం తాలూకు సాంకేతిక పిబ్బందికీ విదేశాలలో ఉన్నత శిక్షణ ఇచ్చేందుకుగాను ఈసంస్థకూడా ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నది.

ఇలా ఉన్నత శిక్షణ నిమిత్తం ఈ సంస్థ సుమారు 456 మంది అభ్యర్థులను విదేశాలకు పంపడం జరిగింది. ఈ కర్మాగారంలో పనిచేసే ఉద్యోగులకు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు గాను ఈ సంస్థ కొన్ని ప్రత్యేకతరగతులు నిర్వహిస్తున్నది. దాదాపు 500 మందికి ఇటువంటి శిక్షణ యివ్వడం జరిగింది.

ఇప్పుడు మరో వందమంది ఈ తరగతులకు హాజరవుతున్నారు. విస్తరణ కార్యక్రమం క్రింద ఈసంస్థలో ఏటా వెయ్యిమంది శిక్షణార్థులను చేర్చుకోడానికి ఉద్దేశిస్తున్నారు.

స్థానిక సంస్థల ఉద్యోగుల 'ఎకౌంట్స్' పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, డిసెం 27

స్థానిక సంస్థలలో పనిచేసే ఉద్యోగులకొరకు నిర్వహించబడినఎకౌంట్స్ పరీక్షలో దిగువ క్రమసంఖ్యగల విద్యార్థులుఉత్తీర్ణులైనట్లు ప్రకటించబడినది-

ద్వితీయ శ్రేణి

దిగువ క్రమసంఖ్యగల విద్యార్థులు ఒకే సిటింగ్‌లో కృతార్థులైనారు.

11 12 21 22 27 47 52
85 86 87 91 113 34 50
53 55 57 68 71 76 90 97
215 28 32 42 48 49 54
56 67 72 84 85 93 96
97 99 302 6 19 27 28
41 75 409 32 36 46 48
56 61 62 65 66 67 90 508
9 18 21 23 40 43 45 47
49 50

వివిధ పరియాయాలు కూర్చొని పరీక్ష పూర్తిచేసిన వారు:

34 39 44 56 59 68 84
119 29 30 31 32 33 35
39 41 42 43 44 58 59 65
93 99 218 57 60 62 63
73 76 81 82 310 24 25
29 30 33 43 44 46 52
61 64 72 77 78 99 400
1 17 35 43 81 85 91 95
97 505 10 17 25 27 31
32 33 35 37 38 42

1వ పేపర్ మాత్రం పూర్తి చేసిన వారు: 2 14 17 24 25 26 28
31 33 37 38 40 41 42 45
54 55 60 70 77 82 93 95
97 98 99 101 3 4 5 20
21 24 28 47 51 60 61 62
78 84 95 200 9 11 19 20
22 33 35 37 45 46 50
53 58 64 70 71 95 98
303 18 21 22 56 62 66
69 71 80 85 87 88 95
402 10 13 19 21 25 33
41 47 52 55 57 71 79 87
92 514 24 28 39

2వ పేపరులో మాత్రం కృతార్థులైన వారు 7 35 50 66 69
72 74 78 89 92 100 36
37 38 40 77 80 205
43 86 351 67 68 96 97
405 6 23 26 60 64 68
69 96 501 6 7 12 34 41
44 46 48

దిగువ క్రమసంఖ్య విద్యార్థులు పరీక్షా ఫలితాలు నిలిపి వేయబడినవి:
88 241 332 35 40 76-A
427 28 29 30 31

ఎల్లారెడ్డి తాలూకా వర్తక సంఘం వార్షికోత్సవం

ఎల్లారెడ్డి డిసెం 27

ఎల్లారెడ్డి తాలూకా వర్తక సంఘం వార్షికోత్సవము నూతన సంవత్సరపు ఎన్నికలు ఇటీవల జరిగినవి. వార్షికోత్సవానికి శ్రీ రాంచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు వర్తక సంఘం ఎల్లారెడ్డి తాలూకా సెక్రటరీ శ్రీ పి. పోశెట్టి వర్తక సంఘము ఎల్లారెడ్డి తాలూకా సంవత్సర నివేదిక చదివి వినిపించారు. శ్రీ యం. విశ్వనాథం అధ్యక్షులు, శ్రీ జి. వెంకటరామ్ కోశాధిపతి, శ్రీ పి. పోశెట్టి కార్యదర్శి, శ్రీ వంగపల్లి నాగభూషణం, ఎగ్జిక్యూటివ్ మెంబరు వర్తక సంఘం అభివృద్ధి గురించి మాట్లాడారు.

నూతన ఎన్నికలు

మరుసటిరోజు శ్రీ సి రామచంద్రారెడ్డి అధ్యక్ష అధ్వర్యమున వర్తక సంఘము ఎల్లారెడ్డి తాలూకా నూతన సంవత్సర ఎన్నికలు జరిగినవి. ఈ క్రింది వారు ఎన్నికయ్యారు.

అధ్యక్షులు యం. విశ్వనాథం. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. భద్రయ్య గుప్త, కార్యదర్శి శ్రీ పి పోశెట్టి, కోశాధిపతి వెంకటరాం బి. ఎస్సి.

పదమూడు మంది తో కూడిన పర్కింగు కమిటీ ఎన్నుకోబడినది పేర్లు:

శ్రీయుతులు నాగులగాం బాల్ రాజు, సిద్దుల రాంకిష్టయ్య, చెన్న పాండురంగం, యం. వెంటయ్య, క్యాల్ల ఆగమయ్య, పడిగె రాజయ్య రంగరి శంకర్, వంగపల్లి నాగభూషణము, పంతంగి వెంకటేశం, గులాం మహబూబ్, జి దశరథం, ఎస్. సంగమేశ్వర్, పాపని రాములు.

"ఎన్నికలకు జంకి నేను దేశాంతరం వెళ్ళడంలేదు"

"శత్రువుల" దుష్ప్రచారం: అయూబ్ ఖండన

ఢాకా, డిసెం 27

జనవరి రెండవ తేదీన జరగనున్న అధ్యక్ష ఎన్నికల సందర్భంలో తాను కుట్ర పన్నుతేకంగా దేశాన్నువదిలి వెళ్ళదానికి పెట్టేబిస్తర్ సర్దుకొన్నారన్న వార్తలు అసత్యమైనవని అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ ప్రకటించారు.

తూర్పు పాకిస్తాన్‌లో 9 రోజుల పర్యటన అనంతరము ఇక్కడనుండి లాహోర్‌కు బయల్దేరేముందు విలేఖరులతో మాట్లాడుతూ "నేనూ నాకుటుంబ సభ్యులు దేశాంతరము వెళ్ళడానికి తయారు అవుతున్నామనే వార్తలను కొందరు శత్రువులు ప్రచారముచేస్తున్నారు. ఇది అబద్ధం. ఈదేశాన్నిరక్షించేందుకు నేను చివరినిమిషంవరకూపోరాడగలను" అని అయూబ్ అభిభాషించారు.

కథానిక:

'అవతలిగట్టుకు!'

వెంకటరత్నం పకపకా పగిలి బద్దలయ్యాడు. పార్కులో తనకూచున్న బెంచీ దద్దరిల్లేట్లు; సినిమాకి ఆహారంగా పంపబడిన అంబ్రోక్లిస్ నవ్వులా వుంది తన నవ్వు తనకే.!

ఇవాళ ప్రొద్దుట తను విన్న ఉపన్యాసాలు అతన్ని గాలిలో తేలేసేందుకి ప్రయత్నంచేసి, కుదరకపోయే సరికి నేలమీద కుదేశాయి.

అధికారాలకి అమ్ముడుపోయిన స్వేచ్ఛపోను మిగిల్నదాంతో, వయ కుంఠపాళి ఆటలాంటి జీవితముతో, చాలని జీతంతో మునుగుతూ, తేలుతూ సతమతమవుతున్నాడు తను వెంకటరత్నం అనే బడిపంతులు.

మాటల మీదా, కాయితాల మీదా పని నడిస్తోడడం నాగరిక సమాజాని కోలక్షణం అని వెంకటరత్నం అనుకున్నాడాక్షణంలో- ఆచరణలో ఏదో సాధి చేందుకు ప్రయత్నం చెయ్యడం, లక్ష్యాన్ని చేరేందుకు అంగలారుస్తూ శాపత్రయపడ్డం- ఎదారిలో కలుపు చెదకడం లాంటిది! అని అతని మేధకి తగిల్న సమర సందేశం.

అందుకే అతను నవ్వేడు- పడగళ్ళ వానలా- పెరిగా!.... వెంకటరత్నం ఎకసమిక్సు చదువుకుని మాస్టరుద్యోగాని కొడిగట్టిన జీవితం. ఆ సబ్జెక్టు సరిగా దెందుకు చదివాడో అతనికే తెలీదు కొత్తిగా. తను వప్పజెప్పేసిన సరు సంవత్సరాల గలాముగిరీ మింజుమలే, తన చేతికి చిక్కుతూన్న రాళ్ళ బడిపోయేదిదానికి. పెద్దవ సిక్లీవ్‌కోసం యిరవై రూపాయలూ తగలేసుకోటం తన అవినేశానికి కారణం అనుకున్నాడు- వెంకట రత్నం. ఆఫీసు చుట్టూ పడిగాపులు పడి పడి పనిచేయించుకోటం తెలీక సడిగితే బయటికి పొమ్మన్న క్లర్కుఆజ్ఞని శిరసావహించి వచ్చేశాడు తను. "చెయ్ తడవక పోతే పనిచేసి పెట్టేవాడెవడయ్యా నీకు తిప్పుచ్చాన్నే?" అన్న రిమార్కు లో రహస్యాన్ని గ్రహించినా - ఆచరించడంలో కష్టం తన కొక్కడికే తెలుసు ననుకున్నాడు -

వెంకటరత్నానికప్పుడప్పుడూ వెనక్కి తిరిగి వీపును చూసుకోవడానికి ప్రయత్నం చెయ్యడమో అలవాటు. ఆ అలవాటు చొప్పునే తనకి సిక్ లీవు పెట్టే దుర్గతి పట్టేందుకు కారకులెవరనే ప్రశ్న తననుతనే వేసుకున్నాడు. మొగలాయి సామ్రాజ్య పతనానికి కారణాలేమిటని కురాగ్రాణ్ణిగినట్లు మీలవుతూ ఇంకెవరు .... కుర్రాళ్లు!! ఎవరి కోసం తన అవారహాలూ కృషిచేస్తున్నాడో వాళ్లు .... భావిభారతభాగ్య విధాతలని నాయకులచేత పొగిపంపబడి కొనియాడబడేవాళ్లు.

తనని హెచ్. ఎస్. సి. ఇన్ విజ్ లేవన్‌కు వెళ్ళమని హెడ్మాస్టర్ అజ్ఞ- తిరస్కరించే అలవాటు ఏ ఒక్క నరానికీ లేదు గనక - తనకి చాతకాదని తెలిసి శిరసా వహించాడు తను. ఉపాధ్యాయుడుగా తన కర్తవ్యము - అన్యాయం చేసేదుకూ దమ్ములుండాలి. తనలాంటివాళ్ళ వల్ల నేమౌతుందది?- కాపీకొడుతూంటే చేతనయినంత వోపికపట్టి, తీరా సూపరింటెండెంట్ దృష్టిదాకా పోయేవరకు వచ్చి తర్వాత కథ తనుపట్టుకుంది. ఇంకా పర్సు, ఒళ్లు హూనమైనావరే డ్యూటీ నిర్వర్తించానని తృప్తి పడదామనుకున్నతనకి అరోజున సదరురూములో కాపీలు జరిగిన నేరానికి ఇంక్రిమెంట్ కోసి నువ్వంటిట్టారు- ఇదంతాఅన్యాయము అనిపించాంతంలోని ప్రగతంలో ఎలుగెత్తి అరచుకున్నాడు వెంకటరత్నం ఎవరోవిని తనసుద్దరిస్తే చాలనే కోరిక కలలోకూడా లేదతనికి ఏమీ చెయ్యలేనిస్థితిలోలోపాల్ని వెతకడమే చెయ్యగలిగేది ఎవరయినా అనే నిజాన్ని తనే కనుక్కున్నాననుకుంటూన్న వెంకటరత్నం సంబరంగా; చెట్టు మీంచి పండురాలిపడ్డప్పుడు గాలి చేసిన లాస్ కనుక్కున్న న్యూటన్ ఫ్లోజుపెట్టేరు-

వెంకటరత్నం యీసారి ఏమన్నా గానీ హెచ్. ఎస్సీ పరీక్షలకి ఇన్ విజ్ లేటర్‌గా వెళ్ళకూడదనుకున్నాడు. వెంకటరత్నం పార్కులో ఒక్కడేకుర్చొని వున్నాడు-చుట్టూ ఓసారి కలియచూశాడు-ఎవరూవున్నట్టులేదు. ఎవర్నోనూ తను ఎడ్జస్టు కాలేక పోతున్నాడు-ఎందుకింక బతకడం అనుకున్నాడు. అనుకున్నాడేగాని బతకడము అతనికి తప్పనిసరి. పడ్డుపొద్దు సంక పనయింది. పార్కులాంటి పబ్లిక్ స్థలాల్లో తనలాటి వంతులు ఏడవ్వోచ్చా? ఏడ్చి ఏడవకా ప్రయోజనము మాత్రం వొహచే!.

సిగిరెట్టు వెలిగించి గట్టిగాలాగాడు నసాలాగిస్తూ-రాధ ఈ మధ్యమరీ రోజురోజుకీ పాలిపోవటం తను గమనించక పోలేదు-గమనించి చేసేందీలేదు ఏమీ-చెయ్య గలిగితే గదా ఏమన్నా- టానికులూ-వళ్ళ రసాలూ అందని పుల్ల ప్రాణాలు తనకిఇలాంటి పెళ్లాన్ని ఉద్యోగాన్ని అంటకట్టటం శిక్షలేనేరము!!ఉద్యోగంలోరోగానికిమందులేదు పెళ్లారోగానికి మందులున్నా అందవు ఈ పూరునీళ్లు దానికి మరీ సరిపడటం లేదు కొత్త చేశాయి. కొత్తకాదు! అసల్లు తన నేళ్ళు హూర్తాంచేసుకుందో గాని. అప్పట్నించీ కాయలాతో తిసుకుటునేవుంది. అమ హూర్తబలమో, స్వీయమహిమో వెంకటరత్నానికి అంతుపట్టలేదు. తనమెదళో గుదిబండై పోయిందది రానురాను భరించడానికే జమీందారుడో కావాలి కానీ. తనలాంటి వాడు పనికిరాడు నిజానికి-

వెంకటరత్నం గుండెలోని ఏడుపు లోంచి నవ్వును పిండుకున్నాయి పెదిమలు:-

లేచినుంచుచున్నాడు.... ఎక్కడో కుక్కలు ఏడుస్తున్నాయి తననికలుపుకోవని. లేచిన వెంకటరత్నం ఎందుకో మళ్ళీతిష్ఠన్నూర్తుడైనాడు. ఈ లెంటీయిలా ఎంతకాలంనుంచీ. ఎంతమంది, ఎలాంటివాళ్ళకో భరించింది, విరిగిపోతోంది అరిగి-

సీతారామయ్యగారు అనాడన్న మాట గుర్తుకొచ్చింది వెటనే "ఈనాడిల్లా తడిసిముప్పందుమై చిరిగిపోయాంగానీ, మీలాంటివాళ్ళకెంత మందికి నెలల తరబడి పెట్టిపోషించాం వెంకటరత్నంగారూ-

సీతారామయ్యగారు పాపం! చాలా మంచివాడు!-

మంచి మాటెట్టునాగ తనపట్ల సానుభూతిగలవాడు- ఈమాటలైనా తనితాడు అనుకోగల్గుతున్నాడేగానీ, ధైర్యంగా అవుల్లో వున్నన్నాళ్ళూ ఎంత కంతగానేవున్నాడుతను, ఎక్కడ రాజకీయాలొచ్చి తనమీదపడి స్వారీ చేసాయోనని ఆయన తననిమానిందే కొద్దీ, తనుకుంచి చుకుని ఒదుక్కోవటం చెయ్యాల్సొచ్చింది. సీతారామయ్యగారు విధిలో ఎక్కడనాగకలిసి, మాట్లాడడం మొదలు పెడితే చెవులు కొయక్కునేవాళ్ళూ, కళ్ళల్లో కారంపోసుకునేవాళ్ళూ ఎంతో మంది ఆఊళ్ళో పైపెచ్చూ. ఆయన తననించి ఆశిస్తేదీలేదు-సూర్యుడు వెలుగివ్వటానికి కారణం ఏమిటని సీతారామయ్యగారి పెద్దమ్మాయి వనజవోసారడిగితే మీనాన్నగారు ఇ మీద అభిమానం ఎందుకుచూపుతున్నారో? అనికనెదురు ప్రశ్న వేసి తెల్లమొఖం వేయించాడు. ఈ సంగతి వైర్‌లెస్ ద్వారా రాఘవయ్యగారి చెవుల్లో దూరిపోయి. ఆయన చెవులు శబ్దగ్రాహకయంత్రంకంటే సెన్సిటివ్‌గా పనిచేస్తవి.

రాఘవయ్యగారావుల్లో మోతుబరిరైతు, పంచాయతీ ప్రెసిడెంటు పట్టుదలగలవాడు సీతారామయ్యగారాయనకి ప్రతిస్పర్థి - అర్థవిరోధగలవాడు.

రాఘవయ్యగారిని యుటిలిటేరియన్ రాజకీయాలు-ఏ మార్గమైనా ఏ పద్ధతితోనైనా అవలంబించి పాడిం చవలచుకున్న దానిని పాడించడం వీరి ఆశయం. రాఘవయ్యగారింగ్లీషు చదువు చదివి తెలుసుకొన్నవి కానీ సూత్రాలు, సమాజంగా, అనుభవంతోనూ, లౌక్యంవల్లా అలవడ్డాయి పువ్వుకి వాసనలా.

సీతారామయ్యగారు యిప్పటికీ గాంధీజీని గబ్బిలంలా పట్టుకొని వేళ్లాడుతున్నారు ఏమీ పాడించలేకపోతున్నారు!

సీతారామయ్యగారికి- రాఘవయ్యగారికి మధ్య ఆముడ దూరమైనా పచ్చగడ్డివస్తే భగ్గుమ టూరాది ఇద్దరిమధ్యా.

సీతారామయ్యగారు తనని అభిమానించటం - రాఘవయ్యగారికి తగని ఒళ్ళుమంట - తాబట్టరూ మాట్లాడు మూడవపేజి చూడుడు

శ్రీ బెల్లంకొండ లక్ష్మణసూరి

సంఖ్య ఏమీ పెరగలేదు, ఏటా కార్యకర్తలొచ్చే కాన్పులూ, పోయే కాన్పులూ మినహాయించి. దీంతో అది వొక్కిఒరుగైపోయింది. తనకి జీవితకడుపు చాతకాదని ఎవరో ఏదో అనుకుని పోతారని అతనేం ఇదవడు. తనకి తుణ్ణంగా తెలుసు తనో గానుదెద్దునని! బతుకును ఒక్కొక్కరోజే లెక్కపెట్టుకుటూ ముందుకీడుకు రావడానికి అతనుపడే యాతన తలమునకలూ కాటి ప్రమాణంగా వున్నది. నెల నెలా తెచ్చేరాళ్ళకు, ఎప్పటి కప్పుడే పొట్టుచేతి ఖర్చు మిగిసైనికనియంత్రణలా పెత్తనము చెలాయిస్తుంది నెత్తి మీద కెక్కి!

జీతం వొచ్చే రోజు వొస్తుందంటే నిద్రకి తిలోదకాలు వొదులుకోవాల్సిందే! సైనిక తిరుగుబాటుకి ప్రజాస్వామ్యంలా సమస్యల కుటిలవలలో తను చిక్కుకుని గింగిరాలెత్తిగిరింద పడుతూవుంటాడు. ఎకసమిక్సులో తను చదూకుని, బుర బద్దలు గొట్టుకొని పరీక్షలో రాసిన "సర్ ప్లస్" అనే మాట "స్వర్గము" అనే తెలుగు మాటకి సన్నిహితంగావుంటుందనీ, ఈ ఉద్యోగపు భారీలో ఇరుక్కుని, ఆ మాటకి అర్థాన్ని వెతికితే కనీసపు అర్హతని కోల్పోయానన్నీ అతనిలో ప్రగాఢమైన అభిప్రాయం మనసు గొడలకి చుట్టూ పేరుకుంది. "సూదికున్న బెజ్జంలోంచి ఒంటైనా పోతుంది గానీ ధనవంతుడు స్వర్గానికి పోవటము అంతకన్నా కష్టం." అన్న మహమ్మదు ప్రవక్త మాటలోని సత్యం.

ఎంత తంటాలు పడ్డా అవగాహనాశాక అతిశయోక్తి అలంకారంజాపతు అనుకున్నాడతను- పెళ్ళాం మెళ్లో నల్లపూసలూ. మంగళ సూత్రం తప్ప వేరే ఏమన్నా వుంటే తన ప్రయోజకత్వం క్రింద జమచేసుకుని వుండును. తను వొక్కి అప్రయోజకుడ్నని అతనికి తెలీక పోతే గదా?! ఆ ఆలోచనేఅతన్ని కృంగదీస్తోంది. ఎన్నడూ సాధించకపోగా [ఆడవాళ్ళకి సమాజం!] కనీసము నోరు మెదిపి పల్లెత్తు మాటైనా అన్లేదే అనే జాలి పెల్లా మీద కలిగి మళ్ళీ తన మీదకే మళ్ళింది నీరు పల్లానికి దిగినట్టు!

తన చాతకాని తనానికి తనని చూసి తను జాలిపడ్డ రోజులూ - విసుక్కున్నవీ, కసివెసినవీ కలిపితే చాలు తన గతమై కూచుంటాయి. అనుమానం భయం, పిరికితనం లేకుండా ఏ పనైనా అతను చేసి వున్నట్లయితే గగారిన్ ఇతనికింద తీసికట్టే! అతని యీ చాతకానితనాన్ని కొందరు మంచితనం కింద భ్రమిస్తుంటారు - మంచితనానికి హద్దులు టూ వుంటాయనీ - చాతకానితనం అశాశ్వతలాంటిదని అతని నమ్మకం. న్యాయానికీ, అన్యాయానికీ కూడా తలఒగ్గటం తప్ప అతడు మరేం చెయ్యలేకపోయాడు తవరకూ - మహా మహా కొమ్ములు తిరిగినవాళ్ళే నీరు కారిపోతుంటే తన్నడిగే దెక్కెవరు? అని సంతృప్తి పడడం అతడితో హాయి అపజయం పొందినప్పుడల్లా.

ఇవాళ రంగారావు ఇంటదెగ్గు నిలదీసి మొహం వాచేట్టు చివాట్లేస్తూంటే నోటికొచ్చినట్టల్లా దిగాలు బోయి నిలుచోటు ఒక్కటే తను చెయ్యగలిగింది- ఆ కిరాయి సురుడు పోగానే పొంగి వచ్చే ఏడుపుని తమాయించుకొని యిలాంటి నికృష్టపు బతుకుగానాబాపు నయం అనుకున్నాడు- నిళ్ళయం నిళ్ళలమైతేనే గదా తమ కట్టు విద్యార్థులుగా ఆసమూహం కర్తవ్యం సంఘర్షించుకుని అందులోంచే శ్రీ శ్రీ చెప్పినవో చరిత్ర పుట్టింది. మహాకవుల మాటల వంటి అర్థాలు నడుస్తాయి! కానీ పట్టుకున్న తనకి ఆసువ్రతే శరణ్యమైంది. చివరికి - దీర్ఘకాలిక ఋణమన్నట్టు - స్వేచ్ఛని ముప్పైశిశిరాల కాలానికి ఒక్కసారే కాకట్టు పెట్టేసిన వంతులు కర్తవ్య నిర్వహణంతకన్నా కష్టమైంది మరోటి లేదని తన జాతికే తెలుసునని ఒకజాతి ప్రతినిధిగా అనుకున్నాడు - స్వేచ్ఛలేని జాతికి గౌరవం లేదన్నాడు గాంధీజీ— కారీఖులూ, దస్తావేజులూ ఏవీ లేకపోయినా ఆ చరిత్రేమిటంటే- ఆ స్కూలు డొక్కని ఎంతమంది శుద్ధి చేసినా యెముక శుద్ధి చేయించుకొన్న పవిత్రముదు కానేటి తిని తేరగా కూచుని పూరికనే. ఎవరికేంపట్టిందండీ చెయ్యనేసుకునేదాకా-;అనివి!ఇప్పటా స్పెక్ట్ చేసుకున్నాడు వెంకట రత్నం, తను చేసిందేమన్నా అన్యాయమాని - అన్యాయం చేసేదుకూ దమ్ములుండాలి. తనలాంటివాళ్ళ వల్ల నేమౌతుందది?- కాపీకొడుతూంటే చేతనయినంత వోపికపట్టి, తీరా సూపరింటెండెంట్ దృష్టిదాకా పోయేవరకు వచ్చి తర్వాత కథ తనుపట్టుకుంది. ఇంకా పర్సు, ఒళ్లు హూనమైనావరే డ్యూటీ నిర్వర్తించానని తృప్తి పడదామనుకున్నతనకి అరోజున సదరురూములో కాపీలు జరిగిన నేరానికి ఇంక్రిమెంట్ కోసి నువ్వంటిట్టారు- ఇదంతాఅన్యాయము అనిపించాంతంలోని ప్రగతంలో ఎలుగెత్తి అరచుకున్నాడు వెంకటరత్నం ఎవరోవిని తనసుద్దరిస్తే చాలనే కోరిక కలలోకూడా లేదతనికి ఏమీ చెయ్యలేనిస్థితిలోలోపాల్ని వెతకడమే చెయ్యగలిగేది ఎవరయినా అనే నిజాన్ని తనే కనుక్కున్నాననుకుంటూన్న వెంకటరత్నం సంబరంగా; చెట్టు మీంచి పండురాలిపడ్డప్పుడు గాలి చేసిన లాస్ కనుక్కున్న న్యూటన్ ఫ్లోజుపెట్టేరు-

వెంకటరత్నం యీసారి ఏమన్నాగానీ హెచ్. ఎస్సీ పరీక్షలకి ఇన్ విజ్ లేటర్‌గా వెళ్ళకూడదనుకున్నాడు. వెంకటరత్నం పార్కులో ఒక్కడేకుర్చొని వున్నాడు-చుట్టూ ఓసారి కలియచూశాడు-ఎవరూవున్నట్టులేదు. ఎవర్నోనూ తను ఎడ్జస్టు కాలేక పోతున్నాడు-ఎందుకింక బతకడం అనుకున్నాడు. అనుకున్నాడేగాని బతకడము అతనికి తప్పనిసరి. పడ్డుపొద్దు సంక పనయింది. పార్కులాంటి పబ్లిక్ స్థలాల్లో తనలాటి వంతులు ఏడవ్వోచ్చా? ఏడ్చి ఏడవకా ప్రయోజనము మాత్రం వొహచే!.

సిగిరెట్టు వెలిగించి గట్టిగాలాగాడు నసాలాగిస్తూ-రాధ ఈ మధ్యమరీ రోజురోజుకీ పాలిపోవటం తను గమనించక పోలేదు-గమనించి చేసేందీలేదు ఏమీ-చెయ్య గలిగితే గదా ఏమన్నా- టానికులూ-వళ్ళ రసాలూ అందని పుల్ల ప్రాణాలు తనకిఇలాంటి పెళ్లాన్ని ఉద్యోగాన్ని అంటకట్టటం శిక్షలేనేరము!!ఉద్యోగంలోరోగానికిమందులేదు పెళ్లారోగానికి మందులున్నా అందవు ఈ పూరునీళ్లు దానికి మరీ సరిపడటం లేదు కొత్త చేశాయి. కొత్తకాదు! అసల్లు తన నేళ్ళు హూర్తాంచేసుకుందో గాని. అప్పట్నించీ కాయలాతో తిసుకుటునేవుంది. అమ హూర్తబలమో, స్వీయమహిమో వెంకటరత్నానికి అంతుపట్టలేదు. తనమెదళో గుదిబండై పోయిందది రానురాను భరించడానికే జమీందారుడో కావాలి కానీ. తనలాంటి వాడు పనికిరాడు నిజానికి-

వెంకటరత్నం గుండెలోని ఏడుపు లోంచి నవ్వును పిండుకున్నాయి

గ్రామాల్లో కలరా నివారణకు పంచాయతుల కృషి

అంటువ్యాధులలో మహాభయంకరమయిన వ్యాధి "కలరా". ఇది అనేక మంది అమాయకులను పొట్టపెట్టుకొంటుంది. ఈ మహాభయంకర పిశాచి నిర్మూలనకయి మన ప్రభుత్వం ఒక నిర్దిష్ట పథకం ప్రకారం కృషి చేస్తుంది. ప్రభుత్వకృషికి ప్రజలు సహకరించినపుడు యీ వ్యాధి నివారణ సాధ్యమే.

ఆంధ్రప్రదేశ్‌లో హైద్రాబాద్ జిల్లా వెనుకబడినది. అందులో వికారాబాదు తాలూకా మరీ వెనుకబడిన ప్రాంతం. ఈ మధ్య నేను ఆరోగ్య శాఖ పరీక్షాధికారిగా కలరా ముమ్మరంగానున్న రోజులలో దాదాపు మోమిన్ పేట ఆరోగ్య కేంద్రం క్రిందనున్న అన్ని గ్రామాలను చూసివచ్చాను. ఆ అనుభవాలను యిక్కడ పొందు పరుస్తున్నాను— అది జూలయి నెలవానలు జోరుగా కురిశాయి వాగులు పొంగాయి. వెనకబడిన మన గ్రామాలలో ఎక్కడచూసినా నీరు, బురద కనిపించాయి. ఏమాత్రమువానారోగ్యంగావున్నా కాలు మోపగల కలరా వ్యాధికి ఇది అనుకూల వాతావరణం. 40వ మందిని పలుకరించి 188 మందిని దిగమ్రింగినది. అమాయకులయిన ప్రజలు ఈ కలరా వ్యాధిని ఆ సంబంధంగా కలిగిన మరణాలను కర్మసిద్ధాంతం క్రింద జమకట్టి కన్నీళ్ళు కార్చి ఊరుకుంటున్నారు. ఇది అసక్తత అనిపించుకుంటుందని అభ్యుదయానికి ఆరోగ్య లక్షణం కాదు.

వ్యాధి సోకగానే అమాయకులయిన ప్రజలు అది కలరా వ్యాధి అని గుర్తించలేదు. ఆరోగ్య కేంద్రానికి సరియయిన సమాచారం అందజేయక, ముందు నాటుమందులతో కాలక్షేపం చేస్తారు. తాము భయపడి ప్రక్కవాళ్ళను భయభ్రాంతులలో ముంచి వేస్తారు. భయపడిన వారికి సరియయిన ఆలోచనరాదు. [అన్న సాగరమనే దాదాపు 800 జనాభాగల గ్రామంలో జూలయి 20వ తేదీన కలరా సోకితే దాదాపు

శ్రీ డి. కేశవరెడ్డి

రి మయిళ్ళ దూరములో నున్న ఆరోగ్య కేంద్రానికి సమాచార మందించడానికి 8 రోజులు పట్టింది. అప్పటికే ఆ కలరా 4 గురికి సోకి, బరువురిని పొట్టపెటుకుంది ఇది చాలా విచారకరమయినది]

ప్రతి చిన్న విషయానికి ప్రభుత్వాన్ని దుయ్యబడుతూ కూర్చోకుండా

భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ వారు

యు. ఎస్. ఎస్. ఆర్ బృందముచే

ప్రదర్శింపబడు ఆకర్షణీయమైన

నృత్య, సంగీత కార్యక్రమాన్ని

హైదరాబాదు నగరములోని

రవీంద్రభారతి థియేటర్‌లో సమర్పింతురు

ఆఖరి ప్రదర్శనం

సాయంత్రం 6-30 గంటలకు నేడే

ప్రవేశ రుసుము:- రూ 10, 5 మరియు 2

టిక్కెట్లు ఈ క్రింది చోట్ల దొరకుతాయి

1 ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర డెస్క్.
2. రవీంద్రభారతి థియేటర్. DA 64/601

సేల్ ఆఫీసర్ కార్యాలయం, కో-ఆపరేటివ్ సొసైటీస్,

సిటీ సర్కిల్, హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్

ఎ. సి. నెం. 523/62/తె తేది: 14-12-1964

వేలం ప్రకటన

1. డిక్రీహోల్డర్:- ప్రుడెన్షియల్ కో-ఆపరేటివ్ సెంట్రల్ అర్బన్ బ్యాంక్, లిమిటెడ్, సికింద్రాబాద్.
రెస్పెన్
శ్రీ నవాబ్ మహమ్మద్ హోస్ దాన్ ఖాన్ (జడ్జిమెంట్ కాకీదారు)
} డిక్రీ పైకం: 18713-93 పైసలు తదుపరి వడ్డీ, నిర్వహణ ఖరీదు మరియు ఇతర లీగల్ ఖర్చులు.

కాకట్టు ఇంటి నెం. 1452 (పాతది) మరియు 1-1-198 (కొత్తది) చిక్కడపల్లి, హైద్రాబాద్‌నందు 29-12-1964 సా॥ 3-0 గం. వేలం వేయబడును. కొనదలచేవారికి స్వర్గానకాశం వేలం సమయంలో ప్రదేశములో ఇంటిని తనిఖీ చేయవచ్చును.

షరతులు

1. వేలం అయిన వెంటనే స్థిరాస్తి ధరయొక్క 15% కు సమానమైన పైకమును కొనే సమయంలో సేల్ ఆఫీసర్ కు డిపాజిట్ చెల్లించవలెను అట్టి డిపాజిట్ చెల్లించని యెడల ఆస్తి తిరిగి అమ్మబడును.
2. మిగతా పైకము మరియు సర్టిఫికెట్ కొరకు స్టాంపు ఫీజుకై కోరబడిన పైకమును అమ్మకం తేదీనుండి 15 రోజులలోపున చెల్లించవలెను.
3. పైన పేర్కొన్న గడువు లోపున డబ్బు చెల్లించనియెడల డిపాజిట్ స్వాధీనపరచుకొని ఆస్తి తిరిగి వేలంవేయబడును. అట్టి కొనగోలుదారు ఆస్తికి గల హక్కులు మరియు తిరిగి అమ్మటలో ఏవిధమైన డబ్బులోని భాగమునకు పూర్తి హక్కులు వదులుకోవలెను. తరువాత వేలంలో డిక్రీ పైకమునకు తక్కువ డబ్బు వచ్చేయెడల అట్టి వ్యత్యాసం మొదటి పాటదారు చెల్లించవలెను. ఎక్కువ పైకం వచ్చేయెడల క్లెయిమ్ చేయుటకు హక్కులేదు.
4. వేలం అమ్మకమును భాయపరుచుట లేక రద్దుచేయుటకు డిప్యూటీ రిజిస్ట్రార్ కోఆపరేటివ్ సొసైటీ, సిటీ సర్కిల్, హైదరాబాద్ వారికి హక్కుగలదు. అమ్మకం భాయం చేయనియెడల పాటదారుచే చెల్లించిన డిపాజిట్ వాపసు చేయబడును.
5. ఏ కారణము చూపక డిప్యూటీ రిజిస్ట్రార్ ఉత్తర్వుతో యెప్పుడైనా వేలం తేదీ మార్చవచ్చును.
6. ఇతర వివరములు, నిబంధనలు ఆంధ్రప్రదేశ్ 1964 కో-ఆపరేటివ్ సొసైటీల VII చట్టపు నిబంధనల ప్రకారం నిర్వహించబడును.

పరిహద్దులు: ఉత్తరం: స్థలం.
దక్షిణం: ఇంటి నెం. 1458 మరియు 1459 మరియు బాక్స్ నెం. 1452.
తూర్పు: హైదరాబాద్, ముషీరాబాద్ సిమెంటి రోడ్.
పడమర: స్థలం.

(సం) సేల్ ఆఫీసర్

కో-ఆపరేటివ్ సొసైటీస్, సిటీ సర్కిల్ హైదరాబాద్



నలకు తయారు త్వరితంగా సిద్ధమా? ఖర్చు తక్కువతో జరుగుచున్నదా? అత్యల్ప కాలంలో లభ్యమగుచున్నదా? కిర్లోస్కర్ గ్రౌండ్‌నట్ డికార్టికేటర్లు మాత్రమే ఈ ప్రశ్నలకు 'అవును' అని సమాధానమీయ గలవు. కాబట్టి, అనేక సంవత్సరములనుండియు, మెషీన్ వ్యాపారులు, నూనె మిల్లులు, వారికి కావలసిన అగత్యతానుసారం వివిధపరిమాణ శక్తులుగల ఈ డికార్టికేటర్లనే వాడుచున్నారు.

*కాటేజ్ హెండ్ డికార్టికేటర్ *కల్యాన్ పవర్ డికార్టికేటర్ *కల్యాన్ హెండ్ అండ్ పవర్ డికార్టికేటర్

వివరముల కోసం వ్రాయండి:

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, కిర్లోస్కర్ వాడి, జి. సాంగ్లి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్

338/2 & 3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

హెడ్ ఆఫీసు: కిర్లోస్కర్ వాడి, జిల్లా: సాంగ్లి (మహారాష్ట్ర స్టేట్)



హైదరాబాద్-ఎ

మంగళవారం డిసెంబరు 29

ఉ॥ 405.4 మీ (740 కిలోసై)

6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, విజయవాడ నుండి రిలే 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం (భక్తి పాటలు) 7-30 ఎమ్ ఎస్. సుబ్బులక్ష్మి. 7-45 సుబర్దసంగీత్, 8-00 అం-వా, 8-15 విజయవాడ వలె, 8-30 విజయవాడ వలె, 9-00 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు. 12-15 ఖ్యామర్ జహాన్: ఘజల్. 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే). 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-40 హిం-వా, 1-50 తె-వా 2-00 వాతావరణసూచన ఖ్యామరు జహాన్: ఘజల్, 2-10 ఉ-వా, 2-20 అమీర్ ఖాన్, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం 6-20 హైదరాబాద్ వి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వి వలె. 8-55 వర్తమానాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా 9-30 హైదరాబాద్ వి వలె, 10-30 అం-వా, 10-35 హైదరాబాదు వి వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

హైదరాబాద్-బి

ఉ॥ 89.42మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ స్టూడియో) 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి,

61.12 మీ (4990 కిలోసై) 8-00 హైదరాబాద్ ఎ వలె. 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

42.02 మీ(7140కిలోసై)

మ॥ 11-45 హైదరాబాదు ఎ వలె 2-10 టి. ఎస్. రాజరత్నంపిళ్ళై: నాదస్వరం, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 60.12 మీ (4990 కిలోసై) 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే) 8-55 హైదరాబాద్ ఎ వలె. 9-15 రేడియో వార్తా వాహిని. 9-30 సంగీతోత్సవం, (మద్రాసునుండి రిలే) 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 సంగీతోత్సవము, (మద్రాసు నుండి రిలే) 11-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి జనగణమన.

హైదరాబాద్-సి

245 9 మీ [1220 కిలోసై]

వివిధభారతి (రిలే)

విజయవాడ

ఉ॥ 857.1 మీ. (840కిలోసై)

6-30 సుభోదయం: 6-40అం-వా: 6-45 భక్తి రంజని: 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం 7-30 హిరాబాయ్ బరోడేకర్, 8-00 అం-వా, 8-15 ప్రాంజలి, 8-30 అల్లం కోటీశ్వరరావు: గోటువాద్యం, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 లలితసంగీతం, 11-45 ఉన్నత పాఠశాలలకు -హైద్రాబాద్ నుండి రిలే- 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమము -హైదరాబాద్ నుండి రిలే- 1-00 వనితావాణి, 1-30 గానసుధ, 1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

సా॥ 6-00స్థానికప్రకటనలు. 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 ప్రస్తుతాంశం. 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీతోత్సవం -మద్రాసు నుండి రిలే- 8-55, ప్రసుతాంశం, 9-00 అం-వా, 9-15 రెస్పు కోడగ్గ వార్తలు. 9-25 విరామ సంగీతం 9-30 సంగీతోత్సవం, -మద్రాసు నుండి రిలే-10-30 అం-వా, 10-35 సంగీతోత్సవము, -మద్రాసు నుండి రిలే- 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన,

విజయవాడ - బి

200మీ [1500 కిలోసై]

వివిధ శాంతి (రిలే)

ఆవతలిగట్టుకు!

(2వ పేజీతరువాయి)

తున్నప్పుడు చూస్తే ఆయనకి గంగవెర్రిలెత్తుతవని తనకి తెలీ-పోలే. కానీ తనకి తప్పుకునే దారి చెప్పుకునే దిక్కూ లెవ్వు. నిజానికి తన నిర్దోషిత్వం ఋజువయ్యేదారేది? తనపోయి చెపితే నమ్మేదెవరు?....తనకందరూ సమానమే! ఒకళ్ళెళ్ళుకువా ఒకళ్ళు తక్కువా కాకటానికి సీతారామయ్యగారితో వున్న చుట్టరికమేమిటి తనకు రాఘవయ్యగారితో లేనిదేమిటి-ఎంత మంటగావున్నా కనిపిస్తే మళ్ళీ బాగానే మాట్లాడుతాడు ఆయన కూడా.

రాఘవయ్యగారి మూడో వాడు రంగబాధం ఫేలైపాట్ట - దానికి తను కారణమని ఆయనతో ఎవరో చెప్పడం ఆయన నమ్మి, ప్రాణాలా తన మీదికి లేవటం తనకి తెలిశాయి. తెలిసి తనకు కనీసం ఆ క్లాసుకూడా లేదే అని కుంగటమే తనకు చాతనవును.

తను ఆస్పత్రిలో వుండగా ఓనాడు సీతారామయ్యగారు పరామర్శించడానికివచ్చి చెప్పాడట తా వూపగుచ్చినట్టు. రావటం రావటం రెండుచేతులా కాగలించుకొని భోరుమన్నాడాయన గాయాల బాధతోపాటు మనస్సుకు తగిలిన గాయం తో మానసికంగా చితవధ అనుభవిస్తున్నాడు తను. ఆయనను చూడిట తోనే వెంకటరత్నానికి గుండెలోంచి ఏడుపు పెగిలింది. "మీకు రావాల్సిన కష్టంకాదు మాస్టారూ-" అన్నాడాయన చివరికి వెళ్ళిపోతూ.

ఆస్పత్రినించి డిశ్చార్జి అయిన రోజునే పోస్టులో ట్రాన్స్‌ఫర్ ఆర్డరూ, రిలీవింగ్ ఆర్డరూ కూడా వచ్చాయి వెంకట రత్నం చేతికి. అతడు ఆశ్చర్యపోలేదు; కుంగిపోలేదు. స్థానిక రాజకీయాలలో జోక్యంకలుగ జేసుకున్నాడన్న గ్రామస్థుల ఫిర్యాదుమీద తనకి బదిలీ జరిగింది- ఈ విషయం చూసుకున్న వెంకటరత్నం నిశ్చేష్టుడై, స్థాణువైపోయాడొక్కసారే! ఉద్యోగమన్న తరువాత ఒక్క వూరే శాశ్వతం కాదు - గుడికట్టుకుని వూరేగడానికి- ఈ రిమార్కు. తనలో నిత్యమూ పెరుగుతూన్న ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ మీద ఓ పెద్ద గొడలిపెట్టు.

తనచేమి చేతకాదనుకుంటూన్న వెంకటరత్నం ఈ రిమార్కు తనకో క్వాలిఫికేషన్‌ని ప్రసాదించి దీ లేచారుగా అని సంతోషించాడు - ఎన్నో దీపావళుల సంబరం అతని ముఖంలో వెలిగింది. ఈ వూరొచ్చిందగ్గర్నించి తనో, రాధో విడవకుండా ముచ్చటిస్తూనే వున్నారు.

"మరీ చిలక్కొయ్యవైపోతున్నావు....ఏటా వెధవ్వి కాస్తులు తప్పకాయిరి....నన్నెందుకు చంపుకు తింటావ్-అనవసరంగా అపరేషన్ చేయించుకో అన్నప్పుడు చెప్పిన మాటవిని ...!అని చెపితే ఏనాడైనా విన్న పాపాన పోతేగా? తన పట్టు తనదే - వెంకటరత్నం వెళ్ళాం మొండి పట్టుకు కూడా తన్నుకానే తిట్టుకున్నాడు నోరారా-

అర్థంలేని నమ్మకాలూ, విశ్వాసాలూ దాన్ని దయ్యంలా పట్టుకొని పీడిస్తున్నాయి - అప్పులాళ్ళు తనని పీక్కుతింటున్నట్టే—

ఈసారి కాస్తు కష్టమవుతుందని తననుకుంటూనే పున్నాడు-బొత్తిగా తిన్న దేమీ వంటబట్టటంలేదు. ఇప్పే డెత్తై తిండికా,- మందులకా ఎ వెల్స్ కాసేపు పట్టి చవటవద్దమ్మలా ప్రత్యక్షమయ్యాడు వెంకటరత్నానికి-పిడి ప్రధానమనే సమస్యని పరిష్కరించలేక, ఇద్దరు గయ్యాళి పెళ్ళాలమధ్య భర్తలా ఎకనామిక్సు పికి మందుతాగి పెడిరిపోతోంది. తనే మన్నా చేయగలడా-వెంకటరత్నానికి కలిగిన సందేహం, జీతంరాళాస్తే తిండి మానేసి మందులకి అతుకుపెట్టకలదు-అంతకుమించి తనకందుబాట్లో వున్న దేమీలేదు—

రాధ నొప్పులుపడుతోంది - మెలికలు తిరిగి చుట్టగా చుట్టుకపోతోంది.

వెంకటరత్న చూళ్ళేకపోకున్నాడు అతనికదోలావుంది - లోపలో పెద్ద ఆడదిక్కయినా లేదు. ఆయానుపిలుచుకొచ్చాడు వెంకటరత్న. ముచ్చెమటలు పట్టాయి నళ్ళంతా-

అదరా బాదరా స్కూలికి పరుగుత్తాడు.

బిల్లు వాపసొచ్చిందన్నాడు క్లర్కు సూర్యారావు, ఓ పది బదులియ్యి మ చే-హాతాళ్ళుడైపోయాడు వెంకటరత్న. తననింనేం కించపరుచుకోవడం లేదు నిజంగానే తను వట్టి అసమర్థుడు-ఎందుకూ కొరగానివాడు

ఇంటికొచ్చేటప్పటికి ఏమీలేదు! జరగాల్సింది జరిగింది?!....

తన దౌతనికితనంవల్ల జరిగేదిఅగ లేదు; ఒగగకూడనిది జరగనూలేదు వెంకటరత్న నవ్వేడు. సంతృప్తిగా, దీర్ఘముగా నవ్వేడు, ఎదుటో ఏడ్డామనిపించింది నాసీడుపు పెగిలిరావటంలేదు-ఎదలో ఆవేదన; ఏడుపు కూడా తను చెప్పినట్టు వినదు. తన బాధని గమనించడు ఆమాటకొస్తే రాధేనయిన ఏడుపుని కంట్రోలులో వుంచుకొనేది! కావాలనుకున్నప్పుడల్లా ప్రత్యక్షం చేసుకునేది. తాను బాధపడుతుంటే సహించలేని ఒక్కర్తే ఇకలేదు-ఇక భయంలేదు. తనకష్టమొచ్చినట్లు బాధపడవచు ఫరవాలేదు-పొర్కులో పెంచిమీద కూర్చున్న వెంకటరత్నం.... పకపకా నవ్వేడు; ఎవరన్నా విన్నారేమోనని అదిరిపడ్డాడు. అర్థంలేని నవ్వు, అర్థమున, ఏడుపును అయించింది ప్రజా విప్లవ మీద నిరంకుశప్రభుతలా. —

పొర్కు కుదికిపాట్లు పడుతోంది, ప్రైవేటు చదివేస్కూలు కు రాడి లాగా—

లైట్లొస్తారి వెలిగి మలిగి య్, పొమ్మన్ని కాపన్ ఇచ్చినట్టు చూట్టూ తా ఎవరూలేని లోనిలెంగులో తను ఒక్కడేవున్నట్లు తోచింది ఇప్పుడు కనబడేవన్నీ కానీపాగితే తన దవు-

ఉసూరుమంటూ లేచాడు వెంకటరత్నం పార్కు బయటికి నడిచాడు: ఇంత అర్థరాత్రిలో ఒక్కడివీ ఎక్కడికి? అని కానిస్టేబుల్ అడగ్గానే-స్కూల్లో యింత తక్కువమందే ఎందుకుప్యాసయ్యారుఅని అధికారులు అడిగినసంగతి ఇపీ సంగతిగుర్తుకొచ్చిందినేరమున్నా లేకపోయినా సజాయిపీ యిచ్చుకోవాలి, తప్పదు తనలోటు లేకుండా చెప్పినవిషయం అందరికీ తెలిసిందే-పిల్లాళ్ళెదుకు ఫేలయినారయితే.... అందరికీ కలిగినసందేహం -; తనంచేస్తాడు దానికి, తనని పోయి పరీక్ష వ్రాయనిస్తే బాగుణ్ను. పరీక్షలన్న తరువాత కుర్రాడూ; తల్లిదండ్రులూ ఉపాధ్యాయుడూ, పరిస్థితులూ అన్నీ సమానముగా సమిష్టి బాధ్యతలమవహిస్తాయి ప్రజాస్వామ్యంలో మంత్రి వర్గం లా పడ్డా గాడితప్పినారైతే బోర్లాపడ్డట్టే- మనసులోనూ. బయటా కటకటకటి ఏదో ముంచుకుపోతున్నట్టుగా నీపుమీదకొచ్చింది. వెంకటరత్నము పోలీసనిదగ్గరనుంచి బయలుదేరాడు. తనఅడ్డసుచెప్పి శేజులు తడిమి చూచుకున్నాడు. తడికగిలిండి వెళుతూవున్నాడు ఎక్కడికో,ఎదుటో వెంకటరత్నం ఆలోచనల ప్రెయిన్‌కి మస్తిష్కం బ్రేకువేసింది.

పోయిపోయి ఆగాడు ఎల్ట్రిక్ దీపాల వెలుతురులో; బోరెత్తి పోయాడప్పటికే- కళ్ళతోచదివి, చెవుల్తోవినీ ఊహించు కుంటూన్న ఆనందాన్ని కనీసం రుచిచూద్దామనుకున్నాడు అతను. నేరుగా లోపలికి వెళ్ళి సైట్‌హార్సు అర్థరిద్దాడు వెంకటరత్నం. మొదటి పెగ్గుకి రుచి తెలవలేదు. రెండు.... మూడు అతని ఆలోచనలు కల్పాంత స్థాయిని చేరుకున్నాయ్. బ్యాక్ కట్టి బయటకొచ్చాడు. గాలిలో తేలుతూ, తూలుతూ ఎటో పోతున్నాడు- అతనికే బాధా, ఆవేదనా, ఆలోచనా లేవు- హాయిగా, తియ్యగా వుంది మైకంలో నాకం చూస్తున్నాడు. ఒళ్ళు వళం తప్పింది....

వెంకటరత్నం కళ్లు తెరచాడుమత్తుగా- "ఓ! మాస్టారూ మీరా? ఏమిటిది?...." అతనిమత్తు కొద్దికొద్దిగా దిగుతోంది "ఇదేంపనీ?" ఈసారి అతని నిపా చాలావరకు విడిపోయింది. ఉప్పునీళ్ళలో నబ్బులా తనో అమ్మాయి వళ్ళో పడుకున్నట్లు తెలిసింది. ఆ అమ్మాయిని తనిం కా పోల్చలేకపోయాడు. కూర్చున్నదల్లా విరుచుకపడిపోయిందా అమ్మాయి. ఇంతలో వెంకటరత్నానికి భయంవేసి ఒళ్లు ముచ్చెమటలూ పోసింది. దీంతో నిపా గిసా వదలి పోయింది. మామూలు వెంకటరత్నం లేచి కూర్చున్నాడు. ఆ అమ్మాయి ముఖములోకి జాగ్రత్తగా పరకాయించి చూశాడు గుర్తొచ్చింది సీతారామయ్య గారమ్మాయే. ఇంకెవరూ? కానీ, యిదేమిటీ మరి బొట్టూ మాంగల్యం?

సరోజ తన స్టూడెంటుగా వున్నప్పట్నించీ, వాళ్ళనాన్నగారిలానే ఎంతో యిదయ్యేది తనంటే, ప్రాణాలిచ్చేది- నిలువునా, వున్నవళంగా తెలివయినదీ, చెలాకీపిల్ల తను అప్పటికి బ్రహ్మచారి. సరోజనస్తానని సీతారామయ్యగారు ఒకటి రెండుసార్లు నోరు జారాడు కూడా, తనకీపుండేకి చేసుకుందామని, తనెప్పుడూ నోరుజారా లేదంతే తేనా.

తనకి పెళ్ళయిం తర్వాతే-సరోజకూ పెళ్ళికుదిరి ది. పెళ్ళికి తప్పకుండా రమ్మని పాపం ఆ పెద్దమనిషి యెతగానో వ్రాశాడు. పార్టీ చేయడమూ, వెళ్ళాలనిపించింది- మళ్ళీ వెళ్ళడానికి మనస్సొప్పలేదు- తనకు కుదిరి దికాదు- అదరిమిలా సరోజని తానిదే చూట్టం- ఈ మధ్య తన కేవివరాలు తెలియలేదు.

ఎతచిన,తనములో యెంత కూరమయిన స్థితి: యెవర్ని తిట్టాలో తెలియని వెంకటరత్నం అక్కడ కూచోలేకపోయాడు - లేచి పోనూ లేకపోయాడు. సరోజకి ఆస్థితి తానూ ఊహించలేదు- తన దౌర్భాగ్యాన్ని ఆలోచనలతో పెచ్చించి హిస్టీరియా తెచ్చి పెట్టుకున్నది గదా పైపెమ్మా!

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ [930 కిలోసై]

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు

భువనగిరి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఇక్కట్లు

తిల్లిదండ్రుల ఆందోళన

(గోలకొండ పత్రికవిలేఖరి)

భువనగిరి, డిసెం 27

భువనగిరిలోని ప్రభుత్వ ప్రాథమిక మాధ్యమిక, మల్టిపర్‌పస్ విద్యాదిశాఖల అలక్ష్యఫలితంగా బీదవిద్యార్థులు పెక్కు ఇబ్బందులకు గురికావలసి వస్తున్నది

పెక్కుకష్టాలుపడి విద్యార్థులుపాఠశాలలో ప్రవేశం పొందిన తరువాత వారు పలురకాలైన రుసుములు చెల్లించవలసి వుంటుంది. ఇటువంటి వాటిలో స్పెషల్ ఫీసు బిల్డింగ్‌ఫండ్ తదితరవి ఉన్నాయి అతరువాత వెలఫీజు బీద విద్యార్థులకు మాఫీచేయుటకు అవకాశము కల్పించి ఆదాయము నిరోధించే సర్టిఫికెట్లు గజిటెడ్ అధికారి మొదలుకొని గ్రామాధికారినుండి గ్రహించి లోగనే విద్యార్థులు అందజేసినాని ప్రభుత్వముమండి కొత్తఆర్డరువచ్చిన దని, దానివసరించి విద్యార్థులు వెలఫీజు చెల్లించవలయునని నిర్బంధించుచున్నారు లోగా విద్యార్థులు ఆదాయము నిర్ధారిచిన సర్టిఫికెట్లుచెల్లనియు మళ్ళీకూతన సర్టిఫికెట్లుతీసుకరావలయునని లేనిపక్షాన ఫీసుచెల్లించవలయునని ఇబ్బంది పెట్టుచున్నారని పేర్కొనబడుతున్నది.

బ్రెజిల్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఆగమనం

న్యూఢిల్లీ, డిసెం 27

ఇండియాలో పన్నెండు రోజుల పాటు అధికార పర్యటనకు వెళ్తున్న బ్రెజిలిన్‌కు చెందినట్టి 31 మంది పార్లమెంటు సభ్యులతో కూడిన ఒక ప్రతినిధివర్గం నేడు ఇక్కడికి చేరుకున్నది. ఈ ప్రతినిధివర్గం మద్రాసు, కలకత్తా, గోవా, బొంబాయిలతోపాటు తదితర ప్రాంతాలు సందర్శిస్తుంది.

ఈ పర్యటన ఫలితంగా ఇండియా-బ్రెజిల్ మధ్య ఆర్థిక సంబంధాలు అభివృద్ధి చెందాలనీ తాము ఆశిస్తున్నామనీ, తాము పరుగణాభివృద్ధివంటి సమస్యలలో ప్రత్యేకంగా ఆసక్తి కలిగి ఉన్నామనీ ఈ ప్రతినిధివర్గ నాయకుడు డా॥ గామా వీరట్‌లో చెప్పారు

ఉభయ దేశాల మధ్య పరస్పరావగాహనకు తమ పర్యటన దోహదపడుతుందని ఆయన అన్నారు.

శ్రీపాద అమృత డాంగే

రైట్టిస్టు కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడుగా ఎన్నిక

బొంబాయి, డిసెం 27

భారత కమ్యూనిస్టు పార్టీ (రైట్టిస్టు) అధ్యక్షుడుగా పార్టీ సప్తమ మహాసభలో శ్రీ పాదఅమృత డాంగే ఎన్నికయ్యారు.

శ్రీ సి. రాజేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తొమ్మిది మంది సభ్యులతో కూడిన కార్యవర్గంలో ఎస్ డాంగే, సి. రాజేశ్వరరావు, యోగేంద్ర శర్మ, యం. ఎస్. గోవిందన్ నాయరు, రామేశ్ చంద్ర, జె ఎ. అహమ్మద్, భూపేశ్ గుప్తా, జి. అధికారి; ఎన్. కె. కృష్ణన్.

వెంకటరత్నం తనబాధని రెట్టింపుచేసి రెండుతోఖాగిద్దామనుకున్నాడు- జీవితం పరిమిత పరిధిలో పరిభ్రమించే గ్రహాలం కోసకు చెందినదికాదని అతనికి యెప్పుడు కొత్తగా, స్పష్టముగా తెలిసింది- లెక్కలూ- లాజిక్కు వెర్రి మొఖం వేస్తాయి జీవితానికి ఎట్లయి చేస్తే. వెంకటరత్నానికి నవ్వువచ్చింది- బాధార్థం తెలియదు అతనికిప్పుడు.

అక్కడింకవుండలేక చిట్లోలయలు చేరాడు స్వగతములో నవ్వుకూ- హాతాత్తుగా మెరుపులా తథాగతుని మహాభి నిష్క్రమణం గుర్తొచ్చింది అతనికి ఎంచేతో.

సింహళ గవర్నర్ జనరల్‌కు రాష్ట్రపతి సందేశం

బొంబాయి, డిసెం 27

ఇటీవల రామేశ్వరం వద్ద సంభవించిన ప్రళయతాండవమయిన తుఫాను, గాలివాన ప్రమాదంలో సింహళ దేశానికి చెందిన ఆస్తి, జననష్టంపట్ల అత్యంత విచారాన్ని వెలిబుచ్చుతూ, సింహళ గవర్నరు జనరల్‌కు భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఒక సానుభూతి సందేశాన్ని పంపించారు. "బాధిత కుటుంబాలకు మా సానుభూతిని తెలియ జేయండి" అని వారు పేర్కొన్నారు.

జవాన్‌లకు ట్రాన్సిస్టర్ రేడియోలు

శ్రీమతి ఇందిర బహూకరణ

గౌహాతి, డిసెం 27

జవాన్‌లు విరియోగించుకోవడానికి గాను 35 యమ్- యమ్-ప్రాకెట్ ఒకటి, రెండు ట్రాన్సిస్టరు రేడియోలను కేంద్ర సమాచార, ప్రసార శాస్త్రీయ మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధీ బహూకరించినది.

"జవాన్‌లపట్ల ప్రజలకు గల ప్రేమ చిహ్నమే ఈ బహూకరణ" అని ఆమె యిక్కడొక ఉత్సవములో చెప్పారు.

ప్రారంభోత్సవం

లకిడీకాపూల్, నియో మైసూరుకేఫ్ బిల్డింగ్‌లో 'టానా' ఫ్యాషనబుల్ ఫుట్‌వేర్ షోరూమ్‌కు 28-12-64 సోమవారం సాయంత్రం 5-15 నిముషములకు ఎమ్. ఎల్. ఎ. శ్రీమతి రోడామిస్త్రీచే ప్రారంభోత్సవం జరుపబడునని తెల్పుటకు మెసర్స్: కల్పనా ఏజన్సీస్ అండ్ ది దక్కన్ షూ అండ్ లెదర్ వర్క్సువారు సంతసించుచున్నారు.

రెవెన్యూ బోర్డు కార్యాలయం ఎక్సైజ్ మరియు మద్యపాన నిషేధం

(హైదరాబాదు- (ఆం. ప్ర.)

ప్రకటన

సి. ఆర్. నం. 45557/64/ఎల్స్ తె. 1. తేది: 17-12-1964.

విషయం: గుల్ మోహా- 1964-65 సం. రానికి నారాయణగూడా లోని ప్రభుత్వ డిస్టిలరీస్ ఫ్యాక్టరీకి, కామారెడ్డి లోని ప్రభుత్వ ఆల్కహాల్ ఫ్యాక్టరీకి గుల్మోహాలను సరఫరా చేయడానికి సంబంధించి.

ఈ దిగువ ప్రాంతాలనుండి వాటిలెదురుగా వ్యక్తంచేయబడిన పరిమాణాలలో ప్రభుత్వ డిస్టిలరీలకు గుల్ మోహా (మొహువువ్వు) లను సరఫరా చేయడానికై యిందుమూలముగా టెండర్లు కోరబడుతున్నాయి.

జిల్లా పేరు.	పరిమాణం ఎమ్. టన్నులలో
1. నిజామాబాదు.	850
2. కరీంనగర్.	200
3. మెదక్.	275
4. హైదరాబాదు.	150
5. మహబూబ్‌నగర్ / (అచ్చంపేట, కొల్లాపూరు తాలూకాలు రేటాయించబడిన (88) వెంటాలుల మినహా.	200
6. ఆదిలాబాదు, (నిర్మల్, ఆదిలాబాద్ పేట, చిన్నూరు పిరిపూర్, కన్నాపూర్, మధోల్ తాలూకాల వరకు.	200

2. నీలువేసిన టెండర్లను జాయింట్ సెక్రటరీ, రెవెన్యూబోర్డు (ఎక్సైజు, మద్యపాన నిషేధ) నాంపల్లి స్టేషను రోడ్డు, హైదరాబాదు-గారికి కార్యాలయం పనిచేసే వేళల్లో 25-1-1965 వ తేదీ మధ్యాహ్నం 3 గం. లోపుగా అందునట్లు పంపించాలి. ఆ తరువాత వచ్చే టెండర్లు పరిశీలించబడవు. హాజరయిన టెండరుదార్ల సమక్షంలో ఆదేరోజున టెండర్ జాయింట్ సెక్రటరీ, రెవెన్యూ (ఎక్సైజు, మద్యపాన నిషేధం) ఆం. ప్ర. హైదరాబాదుగారు తెరుస్తారు.

3. అవసరమైన డిపాజిటు మొత్తాన్ని చెల్లించిన అనంతరమే టెండరు పత్రాలను రెవెన్యూబోర్డు (ఎక్సైజు మరియు మద్యనిషేధం) కార్యాలయం నుండి పొందవచ్చు. అవిధంగా పొందిన టెండరుపత్రాలనే అంగీకరించడం జరుగుతుంది.

4. నిజామాబాదు జిల్లా నుండి సరఫరా చేసే గుల్ మోహాలను నిజామాబాదు జిల్లా కామారెడ్డి తాలూకా (సెక్రియల్) లోని ప్రభుత్వ డిస్టిలరీకిన్నీ, అదిలాబాదు, కరీంనగర్, మెదక్, హైదరాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాల నుండి సరఫరా చేసే గుల్ మోహాలను హైదరాబాదు నగరంలోని నారాయణగూడాలోగల ప్రభుత్వ డిస్టిలరీకిన్నీ అందజేయవలసి వుంటుంది.

5. అంగీకరింపబడిన టెండరుదార్లు గుల్ మోహాలను ఆయా ప్రభుత్వ డిస్టిలరీలకు 1965 జూన్ మొదటి వారంలో నుండి అందజేయవలసి వుంటుంది. ఒకవేళ నారాయణగూడాలోని ప్రభుత్వ డిస్టిలరీ కెపరల్ మేనేజరుగాని, ఎక్సైజు కమీషనరుగాని కోరినచో అంతకుముందునుండే సరఫరా చేయవలసివుంటుంది.

6. టెండర్లను అందజేయడంలో, గుల్ మోహాలను సరఫరా చేయడంలో నియమనిబంధనలు, ఇతర వివరాలకు సంబంధించిన సమాచారాన్ని రెవెన్యూబోర్డు (ఎక్సైజు, మద్యనిషేధం) కార్యాలయం నుండి ఆఫీసు పనిచేసే వేళల్లో పొందవచ్చును.

సం॥ అసిస్టెంట్ సెక్రటరీ

18-12-64

దగ్గును అశ్రద్ధ చేయవద్దు

ఆధారపడదగింది

బి.ఐ. కాఫ్ సిరప్

అనుమాన

6 వ సంయుక్త వారం
షమ్మీకపూర్, సాధన
నటించిన
శరవణ ఫిల్మ్స్ సమర్పించు:
రాజ్‌కుమార్
(ఈస్టుమన్ కలర్)
సహాయనటులు: పృథ్వీరాజ్, ప్రాణ్, ఓకప్రకాష్, రాజేంద్రనాథ్, బాబులు.
సంగీతం: శంకర్-జైకిషన్.
ప్రభాత్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్
దీపక్-హైదరాబాద్
అన్ని థియేటర్లలో ప్రతిరోజు: 3-00, 6-15, 9-30
మరియు గుల్జార్ లీడర్ తీరంధాజ్ గుల్బర్గా

13 వ వారం
గౌరీ ప్రొడక్షన్స్:
తోటలో పిల్ల కోటలో రాణి
తా: కాంతారావు, రాజనాల, రాజశ్రీ, గీతాంజలి, జయంతి.
రాహత్ విజయలక్ష్మి
ముషీరాబాద్ అమీర్‌పేట
ఆటలు 6-00, 9-30
3వ వారం!
ప్రభాత్-నిజామాబాద్
—పూర్ణా రిలీజ్.

నేడే చూడండి

బసంత్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్
ఆటలు: 2-00, 6-00, 9-30
ఎస్టిండియా రిలీజ్.

నేటి రాత్రి
నేడే చూడండి

అమర్ టాకీస్- చిలకలగూడ
ఆటలు: 6-00, 9-30

నేడే చూడండి
రవ్వల్ ప్రొడక్షన్స్
బాబ్జీ వి యుద్ధం
నిర్మాత, దర్శకుడు: సీతారాం
కమల్ హైదరాబాద్, వెస్టర్న్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు:
2-00, 6-00, 9-30

గ్రామాల్లో కలరా

రెండవపేజీ తరువాయి

మూఢ విశ్వాసాలు

గ్రామాలలో ఇంకా వర్ణ విచక్షణ పాటుకొని ఉండడం విచారించవలసిన విషయం. వ్యాధులు సోకినపుడు ఊరు వెలుపలనున్న ఆరోగ్య కేంద్రాలలోనున్న ఒక తక్కువ కులం రోగి ప్రక్కన మరొక అగ్రకులం రోగి ఉండడానికి ఇష్టపడడం లేదు. వారి ఇంటికి వచ్చి చికిత్స చేయమని కోరతారు. ఇరువురూ రోగులేఅన్న సంగతిమరచిపోతారు. ఆ విధంగా ఇంటిలో చికిత్స పొందగోరుతున్న రోగి తన ఇంటిలో వాళ్ళందరికి ఇరుగు-పొరుగువారికి వ్యాధి సోకడానికి కారకుడవుతున్నాడు.

ప్రాణరక్షణ కొరకయి మందు అకయిన ఉన్నవాళ్ళు గూడా ఖర్చు పెట్టరు గాని గ్రామ దేవతల జాతరలకు మాత్రం వందలకు వందలు గుప్పుతారు. జంతు బలులు యథేచ్ఛగా సాగుతాయి. దేవతలు ఆరగించిన కాగుండును. అదిలేదుగాని-ఆ మాంసం, ఆ ఈగలు మూగిన మాంసాన్ని భక్తులు ఆరగించుతారు. ఆ విధంగా కొంచెం ఉపశాంతి పొందిన కలరా వ్యాధి తిరిగి ఉగ్రరూపము దాలుస్తుంది. [పట్లూరు అనే గ్రామంలో వరుసగా జరిగిన నాల్గు రోజుల జాతర తర్వాతనే మృతుల శాతం ఎక్కువ కనిపిస్తుంది].

టీకాలు

ముందుగా టీకాలు వేయించుకొనుట ద్వారా ఈ వ్యాధి నిరోధక శక్తిని మనం పొందవచ్చును. ఒక ప్రక్క రోగిని చూస్తూ-రోజు రోగుల మరణ సంఖ్యను వింటున్నా అమాయకులు టీకాలు వేయించుకుంటే జ్వరం వందని తప్పించుకోచూస్తున్నారు. కొంచెం ఒళ్ళు పులకరింతకు ఓర్వడమో లేక కొద్ది గంటలలో శాశ్వతంగా కొద్ది గంటలలో కండ్లు మూయడమో. ఏది మంచిదో తెలుసుకోలేని స్థితిలో గ్రామస్తులున్నారు.

ఈ విషయాలలో గ్రామస్తులు కొంచెం ఆరోగ్య శాఖాధికారుల సలహాలను పాటిస్తే ఈవ్యాధిని 95 శాతం బలంతో మనం ఎదుర్కొన్నట్లేనని నేను చెప్పగలను.

గ్రామస్థులను ఒంటరిగా వదలివేయకుండా అన్ని వయిపుల నుండి వారికి అండదండలు చేకూర్చవలసిన బాధ్యత మన అందరిమీద నున్నది.

గ్రామపంచాయతీలు

గ్రామ పంచాయతీ పాలనలో గ్రామ పారిశుధ్యమతి ప్రధానస్థానం వహిస్తున్నది. గ్రామంలోని చెత్త కుప్పలు తీయించి, ఎరువు గోతులలో వేయించే ఏర్పాట్లు చేయించాలి. "ఆ ఏముందిలే"అనే మనస్తత్వము పనికి రాదు. పంచాయతీ వారు గ్రామ సేవకుని సేవలను పూర్తిగా వినియోగించుకోవాలి.

అవసరమయిన మందులు గ్రామ పంచాయతి ఆరోగ్య వద్దు నుండి తెప్పించుకొని వయిద్య సహాయం లభించే లోపల రోగుల కిచ్చినట్లయితే వ్యాధులను తాత్కాలికముగానిరోధించవచ్చు. ఊరు గుడాణాలలో కల్తీ పదార్థాలు క్రుళ్ళిన ఆహార పదార్థాలు అమ్మకుండా గ్రామ పంచాయతీ వారు కట్టుదిట్టం చేయాలి. వ్యాధి లక్షణాలు గోచరించిన వెంటనే దగ్గరలోనున్న ఆరోగ్య కేంద్రానికి వర్తమానము పంపితే- గ్రామ పంచాయతీ ఘనకార్యం సాధించినట్లే. గ్రామాన్ని ఆరోగ్య పరంగా ఉంచడానికి సర్‌పంచ్‌లు ఆరోగ్యశాఖాధికారులతో తోడ్పడడం ధర్మం.

పంచాయతీ సమితి

ఆరోగ్యం ఉంటే అన్ని భాగ్యాలు ఉన్నట్లే. తన అధీనములో ఉన్న గ్రామాలలోని ఆరోగ్య విషయము సమితి అధ్యక్షులు తప్పని సరిగా పర్యవేక్షించి తగు సలహాలను యిస్తుండాలి. గ్రామ పంచాయతీ అధ్యక్షులందరకు (సర్‌పంచ్‌లకు) అంటు వ్యాధుల లక్షణాలు, వ్యాప్తి, నిరోధక నివారణపద్ధతుల మీద ప్రాథమిక శిక్షణనిప్పించడం ఎంతయినా అవసరం. మంచి నీటి సౌకర్యాలను ప్రతి గ్రామంలోను కల్పించవలసిన బాధ్యత పంచాయతీ సమితికే ఉన్నది. గ్రామ పంచాయతీలలో ఆరోగ్య వదు క్రింద ఏర్పాటయిన మొత్తం క్రమముగా ఖర్చు అవుతున్నదా! అనే అంశము తప్పని సరిగా సమితి విచారించవలసి యున్నది. అన్ని పద్దులతో పాటు ఈమొత్తమునుగూడా ఎక్కువగా కేటాయింపచేయడం మంచిది. సమితి మరుగుదొడ్ల నిర్మాణ విషయంలో శ్రద్ధ తీసుకొనవలసినది. గ్రామాలలో అంటు రోగములు వ్యాపి వానివలన హాని మొదలగు వానిని గురించి ప్రచారం జరిపించవలెను.

ఈ విధంగా అధికారులకు అనధికారులు తోడ్పడినప్పుడు తప్పని సరిగా మన గ్రామ సీమలన్నియు ఆరోగ్యంగా కళకళ లాడుతుంటాయి.

మహబూబ్‌నగర్‌లో చేనేత సహకారోద్యమం అస్తవ్యస్థస్థితి

— శ్రీ కొండా లక్ష్మణ్ విమర్శ

హైదరాబాద్, డిసెం 27

డిసెంబరు 25 నాడు హైదరాబాదు కేంద్ర సహకార సంఘాధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షతన మహబూబ్‌నగరం జిల్లా చేనేత కార్యకర్తల సమ్మేళనము స్థానిక హిందీ భవనంలో జరిగింది. ఈ సమ్మేళనంలో అన్ని ప్రాథమిక సంఘాలకు, పట్టే చేనేత కాంగ్రెస్ సంస్థలకు సంబంధించిన కార్యకర్తలు అధికాధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ కొండా లక్ష్మణ్ తమఅధ్యక్షోపన్యాసంలో మహబూబ్ నగరము జిల్లాలో రిజేటు లభించక, రిజర్వు బ్యాంకు అప్పులు లభించక, సంఘాల కార్యకర్తలలో ఐక్యత లేక చేనేత సహకారోద్యమము ఎంత అస్తవ్యస్తమయినదో వివరిస్తూ, ఈజిల్లాసంఘాలు చాలా వెనుకబడియున్నవని, ప్రస్తుత దశలో ఈ జిల్లాకు నాయకులు అగుపడడం లేదని, సంఘాలు కేంద్ర సంఘం సంయుక్త కార్యక్రమాలతో ఒక ఆర్డరైజరును నియమించుకొని, ప్రభుత్వాధికారులకు లొంగకుండా సహకారం ఐక్యతతో పనులు జరుపుకొనుట అవసరమన్నారు.

జిల్లా సమస్యలను పరిష్కరించుటకోసం ఒక సలహా సమితిని యేర్పాటు చేసుకొని, చెడిపోయిన సంఘాల పునరుద్ధరించి, వాటి ఆర్థిక పరిస్థితిని బాగుపరచాలన్నారు. యిందుకు అవసరమగు సహాయం కేంద్ర సంఘమునుండి తమనుండి పొందవచ్చునని హామి నిచ్చారు.

ఈ జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎదిరె చెన్నకేశవులు మహబూబ్ నగర్ జిల్లా నాయకత్వమే ప్రారంభమున కేంద్ర సంఘ నిర్మాణమునకు దోహదము సమకూర్చినది. ఆ నాయకులు ఉద్యోగులుగా మారినందున మరి నాయకత్వం లేకుండాపోయింది- అందరూ ఐక్యతతోజిల్లా నాయకున్ని యెన్నుకోవాలి ఆర్గనైజర్ నియామకము కంటె సలహాసమితి నియామకం కావడం అవసరమన్నారు.

మహబూబునగరంలో గల చేనేత సహకార సంఘాల ప్రతిఖతి సభ్యులకు ఒక రూపాయి చొప్పున ప్రతిమాసము కేంద్ర సంఘమునకు ఆర్గనైజర్ నియామకమును గూర్చి అందజేయుటకు కార్యకర్తల సమ్మేళనము అంగీకరించింది.

జిలా చేనేత సహకార సంఘాల సలహా సమితి

మహబూబునగరంజిల్లా చేనేత సహకార సంఘాల సలహా సమితికి గాను దిగువవారు సభ్యులుగా యెన్నుకోబడ్డారు.

శ్రీ జి. హన్మయ్య, శ్రీ లోడ తిరుపతయ్య, శ్రీ ఆజారె నాగేంద్రప్ప, శ్రీ మంగాల ఉపన్న, శ్రీ ఏలె వాసుదేవు, శ్రీ దోమ సిద్దన్న, నారాయణపేట ప్రతినిధి.

రైర్తన్ నియామకం కేంద్రసంఘమునకు అప్పజెప్పబడినది.

ఈ సమ్మేళనములో పాల్గొన్న అతిథులకు, సభ్యులకు జిల్లా చేనేత కాంగ్రెస్ పక్షంగా శ్రీ ఎదిరె చెన్నకేశవులు కృతజ్ఞతా వందనములర్పించారు.

శ్రీ బి. వెంకటనర్సయ్యకు సన్మానం

శ్రీ గుంటకనర్సయ్యపంతులుఅధ్యక్షతన, హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘ కార్యదర్శి, శ్రీ బి. వెంకటనర్సయ్య తూర్పు జర్మనీలో సహకార శిక్షణలో ఉత్తీర్ణులై డిప్లొమా ను పొంది విచ్చేసిన సందర్భముగా మహబూబ్‌నగరం జిల్లా చేనేత కాంగ్రెస్, చేనేత సహకార సంఘ సభ్యులపక్షంగా సన్మాన సభ జరిగింది.

ఈ సభ శ్రీ బన్సీలాల్ "భారత దేశోన్నతి" గీతముతో ప్రారంభింపబడింది.

మహబూబ్‌నగరం జిల్లా చేనేతకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎదిరె చెన్నకేశవులు, శ్రీ బి. వెంకటనర్సయ్యను పభికులకు పరిచయపరుస్తూ వారుఒక ప్రాథమిక సంఘ కాంట్రాక్టుగా ఉద్యోగములో చేరి చేయిత ఉన్నత దశ కెలవచ్చారో వివరించారు. తర్వాతముఖ్యఅతిథులైన శ్రీ కొండా లక్ష్మణ్ శ్రీ గుంటక నర్సయ్య పంతులును పుష్పమాలాలంకృతులను చేశారు-

శ్రీ జజారె నాగేంద్రప్ప సన్మానపత్రం చదివి వినిపించారు. శ్రీ రామచంద్రరావు మహేంద్రకర్ తమ ప్రసంగములో శ్రీ బి. వెంకట నర్సయ్య యొక్క దీక్ష మరియు వారు మన ప్రతినిధిగా వెళ్ళి విదేశములలో కూడా ప్రశంసకు పాత్రులైనట్లు వివరించారు. శ్రీ టి. లక్ష్మణ్ ప్రసంగిస్తూ శ్రీ బి. వెంకట నర్సయ్య, ఇంతటిఉన్నతదశకు రావడానికి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ యొక్క ప్రోత్సాహమే కారణమన్నారు. శ్రీ దోమ సిద్దణ్ణ, శ్రీ ఏలె వాసుదేవు, శ్రీ నారాయణరావు పెండు కూడా మాట్లాడారు. శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సహకారోద్యమములో నీతి నిజాయితీతో పనిచేసే కార్యకర్తలకు ఏనాటికైనా ఈలాంటి అవకాశం లభించగలదని శ్రీ బి. వెంకటనర్సయ్యగారే నిదర్శనమని అన్నారు

సభాధ్యక్షులవారు తమ ఉపన్యాసములో శ్రీ బి వెంకట నర్సయ్య స్వయంకృషితో ఉన్నతపదవిని సంపాదించినవ్యక్తి ఇంతటితో యితని ప్రగతి ఆగలేదు. ఇంకా ఇతనికి ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు.

శ్రీ రామచంద్రం ఆశీర్వాద పద్యములు చదివి సభికులను రూతలూగించారు.

శ్రీ బి. వెంకట నర్సయ్య ఉచిత రీతిని సమాధానమిచ్చారు.

కన్వీనరు శ్రీ జి. హన్మయ్య కృతజ్ఞతా వందనము లర్పించారు.

.....

రాకపోకలు

కౌన్సిల్ అధ్యక్ష ఉపాధ్యక్షుల రాక

మద్రాసురాజధానినుండి అధ్యక్షులు శ్రీ ఎం. ఎ. మాణిక్యవేలు, ఉపాధ్యక్షులు శ్రీ వి. కె పళనిస్వామి గౌండరు జనవరి 6వ తేదీ సాయంకాలం 7-35 గంటలకు విమానంలో సుద్రాసు నుంచి హైదరాబాదుకు వస్తారు. వీరు 7వ తేదీ సాయంకాలం 6 గంటలకు గోవాకి వేళి ఎక్స్‌ప్రెస్‌లో బారంగాబాదుకు బయలుదేరి వెళ్ళుతారు. హైదరాబాదులో వీరికి లేకువ్యూ అతిథి గృహంలోబసఏర్పాటుచేయబడుతుంది.

కేంద్ర కార్మిక మంత్రి

కేంద్ర కార్మిక, ఉపాధికల్పన శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్య హైదరాబాదునుండి ఢిల్లీకి లోగడ ప్రకటించినట్టుగా డిసెంబరు 31వ తేదీన గాక జనవరి 1వ తేదీన సాయంకాలం 8-05 గంటలకు విమానంలో బయలుదేరి వెళ్ళుతారు

శ్రీ యం. ఆర్. అప్పారావు

ఎక్సయిజు, మద్యపాన నిషేధ, సాంస్కృతిక వ్యవహారాల శాఖామంత్రి శ్రీ యం ఆర్. అప్పారావు డిశంబరు 31వ తేదీన విజయవాడకు బయలుదేరి వెళ్లుతారు. మర్నాడు కూచిపూడిలో సిద్ధేంద్ర కళాక్షేత్రము ప్రారంభోత్సవ కార్యక్రమములో పాల్గొంటారు. తర్వాత తాడేపల్లిగూడెం వెళ్లుతారు. జనవరి 2వ తేదీన ఆదిభట్ల నారాయణదాసు శతతమ జయంత్సవాల్లో పాల్గొంటారు. మరునాడు విజయవాడను సందర్శించి ఆ రాత్రికి రాజధాని చేరుకుంటారు.

పంచాయతీ రాజ్ మంత్రి పర్యటన

పంచాయతీరాజ్ మంత్రి డా॥ఎమ్. ఎన్ లక్ష్మీ నరసయ్య జనవరి 1వ తేదీన తాడేపల్లిగూడెం బయలుదేరి వెళ్తారు. మర్నాడు అక్కడ జరిగే ఆదిభట్ల నారాయణదాసుశతతమజయంత్యుత్సవాల్లో పాల్గొంటారు. జనవరి 3వ తేదీన పెదవలి పంచాయతీ సమితిని స్థానిక పరిశ్రమలను సందర్శిస్తారు తర్వాత విజయవాడకు వెళ్తారు. వీరు జనవరి 4వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

.....

భూటాన్ రాజు-ప్రధాని శాస్త్రి సమావేశం

గాంగ్‌టకు, డిసెం 27

భారత ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి - భూటాన్ రాజు డోర్జి మధ్య గోపాల్‌పూరులో వచ్చే జనవరి 12 నాడు మావేశం జరుగుతుందని తెలుస్తున్నది.

లేఖావళి

ఉపాధ్యాయులలో అసంతృప్తి, అలజడి

అయ్యా!

మన రాష్ట్రంలోని పరిస్థితిని గమనిస్తే చాలా క్షోభపడవలసివస్తుంది. సీనియర్ గ్రేడు లేసికు చెయ్యినింగు పొందువారికి పూర్తి వేతనాలు; బి. యి. డి చెయ్యినింగు పొందువారికి ఉపకార వేతనాలు ప్రభుత్వం యివ్వడానికి అంగీకరించినట్లుగా పత్రికా ముఖంగా తెలుసుకొనియే అనేక దినములు గడిచిపోయినాయి, కాని ఇంత వరకునూ యీ విషయానికి సంబంధించిన ప్రభుత్వ అనుజ్ఞాపత్రములు జారీ చేయబడకపోవడం చాల శోచనీయమయినవిషయం. చేతులు కాలినతర్వాత ఆకులు పట్టుకొని లాభమేముంది? శిక్షణ పొందుతున్న అనేకమంది ఉపాధ్యాయులు అధికధరల ఒత్తిడితో పతమవుతూ అప్పులబాధను అభివృద్ధి చేసుకొంటూ, రెండు రెండు సంసారాలను గడువుకొంటూ నానా యాతనలు పడుతూ ఉండడం చూస్తూనే ప్రభుత్వం జాప్యం చేయడం సముచితమా?

ఈ విషయంలో విద్యాశాఖాధికారులు, ముఖ్యంగా, తెలంగాణా ఉపాధ్యాయుల సమస్యలను సానుభూతితో పరిశీలించ సమర్థుడైన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జోక్యం కలుగజేసికొని ఉపాధ్యాయులలో చెలరేగిన అసంతృప్తిని అలజడిని తొలగించడానికి సత్వరచర్య తీసుకొనగలరని విజ్ఞప్తి చేయుచున్నాను.

ఇట్లు
జి. ఆర్. కె. రెడ్డి
-విద్యార్థి సంఘ సంయుక్త కార్యదర్శి- హనుమకొండ

.....

పుట్‌పాత్‌పై జూదం ఆటలు అరికట్టాలి

అయ్యా!

రోడ్ల కిరుప్రక్కలగల పుట్ పాత్‌ల పయిన జూదం ఆటలు పొద్దుటవేళలందే ఆడుచు ప్రజలను ఎంతోమోసగించుచున్నారు. ఉదాహరణకు "పుల్లీబౌలి" పోలీసుస్టేషన్ ఎదురుగా, మరియు ప్రక్కకు రోజుకు 9 గంటలనుండి 12 గంటలవరకు ఉదయం నుండి సాయంత్రము 8 వరకు ఆస్థలములో కూర్చొని ప్రజలెంతో మోసముచేయుచున్నారు. గ్రామాల నుండివచ్చే "తెలియని ప్రజలకు" వీరు ఎంతో మోసముచేయున్నారు. ఇదే గాక యిలాంటి మోసములు. బహిరంగ ప్రదేశములలోనేగాక, ముఖ్యముగా పోలీసుస్టేషను సమీపమున జరుగుటచాలయోచించవలసిన విషయము కావున. వెనువెంటనే పరిశీలించి తగు ఏర్పాటుచేసి చర్యలు గయికొనవలసినదిగా విజ్ఞప్తి.

ఇట్లు
హైదరాబాదు.
చింత రాములు
యన్. శ్రీరాములు

.....

కొత్తబియ్యం ధరలు తగ్గించాలి

అయ్యా!

హైద్రాబాద్ నగరము యొక్క జిల్లాకలెక్టర్ శ్రీ బి- ఎన్- రామన్ వాగ్దానముచేసిన ప్రకారంగా జంట నగరాలలో యిప్పుడు పుష్కలముగా అన్ని షాపులలో అన్నిరకాల బియ్యం లభించుచున్నవని కానిప్పిస్తుతము జంట నగరాలలో కొత్త బియ్యం మాత్రమే లభిస్తున్నవి. వాటిని వండి చూడగా పూర్తిగా మెత్తగా, సగానికి సగము నూకలు, రాళ్ళతో లభించు చున్నవి. వండినఅన్నము మెత్తగనేకాదు కంపు వాసనకూడ యున్నది బీదప్రజలు తిన లేక నానా అవస్థలు పడుతున్నారు.

ఆ బియ్యానికి కూడ పాతబియ్యానికి చెల్లించినధరలే చెల్లించవలసి వస్తున్నది. ఇది అన్యాయము కాక మరేమిటి?

ప్రభుత్వం ప్రకటించిన ధరలు,పాత బియ్యానికి, కొత్త బియ్యం తక్కువ తూగుతాయి.

అన్నంకూడ తక్కువే ఉడుకుతుంది! ఇప్పటికయినా కొత్త బియ్యం ధర తక్కువగా ఉండాలిక దా! కొత్త బియ్యము వంట ధరలు తగ్గటం మామూలేగదా! ఏది ఏమైనప్పటికీ, పాతబియ్యానికి కొత్త బియ్యానికీ ఒకే ధరలు చెల్లించడము అసమంజసం.

బ్లాకుమార్కెట్ ధరలనే జ్ఞాపకం ఉంచుతుంటే, కొత్త బియ్యం ధరలను తగ్గించాలనటం సమంజసమని అంగీకరించక తప్పదు. సత్వర చర్యలు గయికొని ప్రభుత్వాధికారులు ధరలను గత సంవత్సరము విక్రయించిరలనే సూచించగలరు.

ఇట్లు
టి. బాబూరావు
బి. రాజేశ్వరరావు
దూల్‌పేటు హైదరాబాదు

నగరంలో నీటి సరఫరా దుస్థితి

అయ్యా!

హైదరాబాదు నగరములో నానాటికి మంచినీటి సరఫరా దిగజారిపోవుచున్నది. హైదరాబాదు నగరపు ఐస్టీలలో కుళాయిలకొరతయే కాకుండ మంచినీటి కొరతకూడ కలదు. పూర్వము కుళాయిలు 4 గంటల నుండి 10 గంటలవరకు సాయంత్రము 3-15 గంటలనుండి 7 గంటల వరకు నీటిసరఫరా చేస్తూయుండేవారు అప్పుడు కొద్దిగా సౌకర్యము బాగానే యుండినది. ఇప్పుడు జనం యెక్కువ కావడముచేత 9-30 గంటలకే సరఫరా నిల్పివేస్తున్నారు. పూజా పురస్కారాలు చేసే శనివారం దినము కూడ తొందరగానే నిల్పివేస్తున్నారు! నీటి సరఫరా కొరకయి తగినచర్యలు గయికొని ఉదయం 10-30 గంటల వరకు సరఫరా చేయగలరని వాటర్ వర్క్సు వారితో మనవి చేస్తున్నాము.

ఇట్లు
పి. సత్యనారాయణ
కె. శ్రీరాములు
బోయిగూడ కమాన్
హైదరాబాద్- 1.

.....

డబ్బు తీసుకొని టిక్కెట్లు ఇవ్వని కండక్టర్లు

అయ్యా!

నాంపల్లినుండి లంగర్ హౌజు మూడు బస్సులు మాత్రము ఉన్నందున ప్రయాణీకులకు చాల కష్టమగుచున్నది. ఇక కండక్టర్లు కూడా చాల కఠినముగా ప్రవర్తిస్తున్నారు. లంగర్ హౌజు నుండి బయలుదేరి మధ్యస్టేజీల వద్ద ఆపడము లేదు. పాఠశాల పిల్లలకు చాల కష్టమగుచున్నది. దయచేసి వాస్తవ స్థితిని గమనించి ఆర్.టి.సి అధికారులు కొన్ని బస్సులు ఎక్కువ చేయగలరని ప్రార్థించుచున్నాము. కండక్టర్లు ప్రయాణీకుల దగ్గర డబ్బులు తీసుకుటున్నారు కాని టిక్కెటు ఇవ్వరు. అడుగుతే ఇస్తామంటారు. కాని టిక్కెటు ఇవ్వరు. ఈ విషయమై అధికారులు తగుచర్య తీసుకొనగలరని విజ్ఞప్తి.

ఇట్లు
పబోజు కృష్ణమూర్తి
నాచవరం, సిద్దిపేట్.

.....

రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు

న్యూఢిల్లీలో కార్యక్రమం

న్యూఢిల్లీ, డిసెం 27

1965 జనవరి 23వ తేదీన, రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు న్యూఢిల్లీలో ఈ క్రింది కార్యక్రమం ప్రకారం జరుగుతాయి.

రాష్ట్రపతి అధికార లాంఛనాలతో రాజ్‌పథ్‌కు వెళ్ళి అక్కడ సైనిక వందనాన్ని స్వీకరిస్తారు. త్రివిధ సాయుధ దళాలకు చెందిన యూనిట్లు, పోలీసు, ప్రాంతీయ సైన్యం, రక్షణ శాఖకు చెందిన భద్రతాదళం, సైన్యపు రక్షణదళం, సెయిట్ జాన్స్ అంబులెన్సు దళం, జాతీయ సైనిక విద్యార్థి దళం, సహాయ సైనిక విద్యార్థి దళాకుచెందిన యూనిట్లు సైనిక వందనంలో పాల్గొంటాయి. దీని తర్వాత రాష్ట్రపతి ప్రభుత్వాలు పంపిన సాంస్కృతిక బృందాల ఊరేగింపు వుంటుంది. వారి వెనక ఒలింపిక్ హాకీపోటీలో పాల్గొన్న భారతీయ జట్టు సభ్యులు, అర్జున బహుమతులు, అధ్యాపక బహుమతుల గృహీతలు వుంటారు. పాఠశాలా విద్యార్థుల ఊరేగింపు వుంటుంది. ఈ సంవత్సరం ఎక్కడా జాతీయ సంచాలాల్పదంగాని, విద్యుద్దీపాలంకరణలు గాని వుండవు. రాష్ట్రపతి భవనం ఉత్తరద్వారం గోడలపైగా గోపురం పైనామాత్రం విద్యుద్దీపాలతోరణాలు వేలాడతీస్తారు.

జనవరి 26న రాష్ట్రపతి భవనంలో పరిమిత స్థాయిలో విందు జరుగుతుంది. ఎర్రకోటలో జనవరి 28 న హిందీ కవి సమ్మేళనం, జనవరి 24న ఉర్దూ ముషాయిరా వుంటాయి. ఆ రెండింటికీ టిక్కెట్లు వుంటాయి.

జనవరి 25న ఆకాశవాణి అఖిల భారతీయ కవిసభ, జానపద గేయాలు, జాతి నిర్మాతల గేయాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన జానపద నృత్య కార్యక్రమాలు జనవరి 27న సాయం॥తం 6-15 గంటలకూ జనవరి 28 న మధ్యాహ్నం 3 గంటలకూ జాతీయ స్టేడియంలో జరుగుతాయి. ఆ కార్యక్రమాలకు టిక్కెట్లు 5 రూపాయలు, 50 నయా పైసలు.

1965 జనవరి సెలవుదినం. జనవరి 29న విజయ చౌకువద్ద త్రివిధబలాలకు చెందిన బ్యాండు బట్ల పీడోర్కులు గానముతో ఉత్సవాలు ముగుస్తాయి.

నేటి రాత్రి
జాయ్ ఫిల్మ్స్:
వీర భీమ్‌సేన్

తా: దారాసింగ్, ముంతాజ్, అనితా గుహ, మహిపాల్, సాహు మోడక్, రణ్‌ధావా, కింగ్ కాంగ్, టైగర్ జోగేంద్రసింగ్, సోదాగర్ సింగ్, తివారి, సుమిత్రాదేవి.
దర్శకత్వం: చంద్రకాంత్.
సంగీతం: సి.రామ్‌చంద్ర.
దిల్వాద్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30
మరియు మార్కండేయ వరంగల్
—మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్.

9వ వారం

తా: ఎన్. టి. రామారావు, అంజలి, రాజనాల, రేలంగి, గిరిజ, గుమ్మడి.
రీగల్-హైదరాబాద్
ఆటలు: 6-30, 9-30
సెలెక్టు-బోలారం
ఆటలు: 2-30, 6-00, 9-30.

8 వ సంయుక్త వారం
సులోధ్ ముఖర్జీ ప్రొడక్షన్స్:
ఏప్రిల్ ఫూల్
(ఈస్టుమన్ కలర్)
తా: సైరాబాను, విశ్వజిత్, జయంత్, సజ్జన్, ఐ. ఎస్. జోహార్.
నిర్మాత, దర్శకుడు: సులోధ్ ముఖర్జీ.
సంగీత: శంకర్ జైకిషన్.
అశోక్-హైదరాబాద్
మినర్వా-సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30
అశోక్ టాకీస్-నిజామాబాద్
—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్.

6వ సంయుక్త వారం!
వి. శాంతారామ్:
గీత్ గాయా పత్థరోనే
(ఈస్టుమన్ కలర్)
తా: రాజశ్రీ, శాంతారాం, జితేంద్ర, భారతి, సురేంద్ర, కె. దాటి.
దర్శకత్వం: వి. శాంతారాం
నౌరంగ్ హైదరాబాద్ నటరాజ్ సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30
—విజయ రిలీజ్.

అంజలి
సికింద్రాబాద్, ఫోన్: 72815.
ప్రతిరోజు ఉ॥ 10-30 కు
సులోధ్ ముఖర్జీస్
"జంగ్లీ"
(ఈస్టుమన్ కలర్)
తా: షమ్మీకపూర్, సైరాబాను.
సంగీతం: శంకర్ జైకిషన్.
రేట్లు: 40 పైసలు, 80 పైసలు రు. 1-20 మరియు 1-60.

ప్రతిరోజు సా॥ 2-30 మ్యాట్నీ.
(4 రోజులు మాత్రమే)
విజయకోట వీరుడు
(తెలుగు)
తా: తెలుసీగణేశన్, వైజయంతిమాల వీరప్ప.
రేట్లు: 60 పై. రు. 1-20, 1-60 2-60.

నేడే అడ్వాన్సు బుకింగ్ ప్రారంభం
హెచ్చు తరగతులకు ఆటల సమయములలో
అలంకార్ - సికింద్రాబాద్
వీనస్ పిక్చర్స్:
* సుమంగళి *
(తెలుగు)
1-1-1965 శుక్రవారం నుండి విడుదల
S. K. P.

8వ సంయుక్త వారం
ఛాయాచిత్ర వారి
మంచి మనిషి
డిరెక్టరు
కె. ప్రత్యగాత్మ
సాగర్-హైదరాబాద్ అలంకార్-సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30 ఆటలు: 6-00 9-30
—వాణి రిలీజ్

తొలి మహత్తర వారం
రంగ్‌లోక్స్ పౌరాణిక చిత్రం:
సంత్ జ్ఞానేశ్వర్ (హిందీ)
తా: సుధీర్‌కుమార్ బాబులు, సురేఖ, సులోచన, సాహుమోడక్.
రాయల్-హైదరాబాద్
రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30. —విజయ రిలీజ్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd, Golkonda Printing Press Hyderabad- (A. P.)